విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily





సంపుటి : 03 సంచిక : 96 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు : 08 వెల : 03 /-

Published from Vishakapatnam Circulated by Vijayawada ,Ongole, Chittoor, Kadapa, Tirupati , Nandyal, Hyderabad, Ananthapur , Kurnool


## ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక




ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం తీవ్రమవుతోం

విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు

కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ఇళ్లను గుర్తించామని,ఇంటికి వచ్చి సమాచారం ఇచ్చిన వెంటనే పునరావాస కేంద్రాలకు వెళ్లడం మంచిదని సూచించారు

# ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో ‘ఫ్యామిలీ కార్డు’

- ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు
- రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు
- ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థ, రైతుల నుంచి ఉల్లి కొనుగోలుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని నిర్ణయం
- అమరావతిలోని సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు
- రైతుల వద్ద క్వింటాకు రూ. 1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు
- వచ్చే 10 రోజుల్లో 5000 మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు



ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో పొందుపరుస్తూ ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని అన్నారు. అమరావతిలోని సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయోననే అంశాన్ని క్షేత్ర స్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా - మిగతా 2 లో

## తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయండి




హెూం మంత్రి అనిత

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఏపీలో విస్తారంగా వర్షాలు

పరిస్థితిపై హెూంమంత్రి అనిత సమీక్ష

సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేయాలని సూచన

లోతట్టు ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు

ప్రమాదకరంగా ఉన్న హెూర్డింగులను, రహదారులపై కూలిన చెట్లను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు



# కూలిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉంది

- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఎల్లంపల్లి జలాశయంను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడితో కలిసి పరిశీలన
- అధికారులను అడిగి వరద పరిస్థితులను తెలుసుకున్న సీఎం
- గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లతో కలిసి ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు
- శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయివు అని, గోదావరి జలాల విషయంలో ఇది చాలా కీలకమన్నారు సీఎం రేవంత్ రెడ్డి

గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లతో కలిసి ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయివు అని, గోదావరి జలాల విషయంలో ఇది చాలా కీలకమన్నారు. చాలా వ్యూహాత్మక ప్రాంతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించారని వివరించారు. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుల మధ్య చాలా తేడా ఉందన్న రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ నిపుణులు సూచించిన చోటనే ఎల్లంపల్లిని నిర్మించారని, నిపుణులు కట్టిన ప్రాజెక్టు కనుకే దశాబ్దాల పాటు నిలబడిందన్నారు. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనలతో ముందుకు వెళ్తామని రేవంత్ రెడ్డి చెప్పారు.ఒకరు - మిగతా 2 లో

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే

- సీఎం వెంట మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్
- భారీ నష్టం జరగడం వల్ల రేవంత్ రెడ్డి ప్రజల్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు
- కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి
- వాగులు వంకలు పొంగి పొర్లడంతో వేలాది ఎకరాలలో పంట నీట మునిగింది
- కామారెడ్డిలో అధికారులతో వరద పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు
- అల్పపీడన ప్రభావం వల్ల ఉత్తర తెలంగాణలో వానలు దంచి కొడుతున్నాయి



గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు తడిసి ముద్దయ్యాయి. జలాశయాన్ని నిండి గేట్లు ఎత్తివేస్తున్నారు. భారీ వర్షాల వల్ల పలు జిల్లాలో వరదలు రావడంతో, ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో వరద పరిస్థితిని పరిశీలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం సాయంత్రం ఏరియల్ సర్వే నిర్వహించాడు. పెద్దపల్లి, కామారెడ్డి, మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ పరిశీలించిన సీఎం. భారీ నష్టం జరగడం వల్ల రేవంత్ రెడ్డి ప్రజల్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. వాగులు వంకలు పొంగి పొర్లడంతో వేలాది ఎకరాలలో పంట నీట మునిగింది. దీంతోపాటు కామారెడ్డి పట్టణం జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది. - మిగతా 2 లో

# సిరిసిల్లలో వరద బీభత్సం హెలికాప్టర్లతో ఐదుగురిని కాపాడిన ఆర్మీ



రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరదల్లో చిక్కుకున్న ఐదుగురి రక్షణ

రంగంలోకి దిగిన రెండు సైనిక హెలికాప్టర్లు

కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతో వేగవంతమైన సహాయక చర్యలు

రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్‌కు బండి సంజయ్ విజ్ఞప్తి

రెస్క్యూకు ముందు డ్రోన్లతో బాధితులకు ఆహారం అందించిన అధికారులు

అత్యవసర సేవల కోసం సిరిసిల్లలోనే రెండు హెలికాప్టర్ల మకాం

తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరద నీటిలో చిక్కుకున్న ఐదుగురిని సైనిక హెలికాప్టర్లు గురువారం రక్షించాయి. గంభీరావుపేట మండలంలోని ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద బుధవారం నుంచి వరద ఉధృతిలో చిక్కుకున్న వీరిని రక్షించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.పశువులను మేపేందుకు వెళ్లిన ఈ ఐదుగురు గ్రామస్థులు, అకస్మాత్తుగా పెరిగిన వరద ప్రవాహానికి చిక్కుకుపోయారు. - మిగతా 2 లో

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ

- జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం
- ఏడేళ్ల తర్వాత తొలిసారిగా చైనాకు ప్రధాని నరేంద్ర మోదీ
- గల్వాన్ లోయ ఘర్షణల అనంతరం ఇదే మొదటి పర్యటన
- ఎస్సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేక భేటీ
- ఆదివారం టియాంజిన్‌లో ఇరు దేశాధినేతల ద్వైపాక్షిక చర్చలు
- సరిహద్దు పెట్రోలింగ్‌పై ఒప్పందం తర్వాత మెరుగుపడుతున్న సంబంధాలు




భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఈ కీలక భేటీ ఆదివారం జరగనుంది.జపాన్ లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని - మిగతా 2 లో

## ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు

# రాహుల్ క్షమాపణలు చెప్పాల్సిందే

- బీజేపీ డిమాండ్
- ఓటర్ అధికార్ యాత్రలో ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి
- రాహల్ అసభ్యపదజాలం వాడినట్లు ఆరోపించిన బీజేపీ
- వ్యక్తిగత కోపం, ద్వేషంతో ప్రధాని మోదీ తల్లిపై ఇలాంటి భాష వాడటం ఈ నేతల నీచమైన మనస్తత్వం, తీవ్ర నిరాశకు నిదర్శనం
- బిహార్ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. దీనికి తమ ఓటు శక్తితో సమాధానం చెబుతారు’ అని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు



బిహార్‌లో ఓటర్ అధికార్ యాత్ర సందర్భంగా ఇండియా కూటమి నేతలు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. యాత్ర సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లిని లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పదజాలం వాడినట్లు బీజేపీ ఆరోపించింది. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తోంది.రాహుల్ గాంధీ చేపట్టిన ఈ యాత్ర అవమానం, ద్వేషం, అసభ్యత అన్ని పరిమితులను దాటిందని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. ‘ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దివంగత తల్లిపై అసభ్య పదజాలం వాడటం అత్యంత సిగ్గుచేటు, ఖండించదగినది. ఈ మాటలు రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్, అలాగే మొత్తం ఇండియా కూటమికి ప్రధాని మోదీపై ఉన్న ద్వేషానికి నిదర్శనం. బిహార్‌లో పాటు దేశవ్యాప్తంగా తల్లిని దేవతలతో సమానంగా భావించే ప్రతి భారతీయుడిని అవమానించడమే అవుతుంది. వ్యక్తిగత కోపం, ద్వేషంతో ప్రధాని మోదీ తల్లిపై ఇలాంటి భాష వాడటం ఈ నేతల నీచమైన మనస్తత్వం, - మిగతా 2 లో

## రేవంత్ రూపంలో ఉన్న వినాయక విగ్రహాన్ని తొలగించాలని రాజాసింగ్ డిమాండ్



హైదరాబాద్ అఘాపురాలో సీఎం రేవంత్ రూపంలో గణేశ్ విగ్రహం


రేవంత్ రెడ్డి దేవుడు కాదన్న రాజాసింగ్

హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీస్తాయని వ్యాఖ్య

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపంలో ఏర్పాటు చేసిన ఓ గణనాథుడి విగ్రహం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలో నెలకొల్పిన ఈ విగ్రహంపై స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది హిందూ మనోభావాలను కించపరచడమేనని ఆరోపిస్తూ, విగ్రహాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.వివరాల్లోకి వెళితే, వినాయక చవితి - మిగతా 2 లో

# సంపాదకీయం

## విదేశాంగ విధానంలో మోదీ తడబాట్లు



భారత్ పాక్ మధ్య తానే యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముప్పైసార్లు ప్రకటిస్తే, పార్లమెంట్ వేదికగా జరిగిన చర్చలో ప్రధానమంత్రి మోదీ మాటమాత్రమైనా ట్రంప్ వ్యాఖ్యల్ని ఖండించలేదు. దాయాది దేశమైన పాక్ విషయంలో కానీ, మన కశ్మీర్ విషయంలో కానీ భారత్ ఏనాడూ మూడోదేశం జోక్యాన్ని అనుమతించలేదు. అయితే, ఈ విషయంలో మోదీని వాణిజ్యం సాకుగా చూపి ఒప్పించానని ట్రంప్ పదేపదే చెప్పారు. అయితే, ఏ వాణిజ్య అంశం ఆపరేషన్ సిందూర్ ద్వారా పీఓకేను తిరిగి తెచ్చుకునే అవకాశానికి అడ్డంకిగా మారిందో, ఇప్పుడు ఆ వాణిజ్య ప్రయోజనం కూడా దక్కలేదు. మొన్నటి ఆగస్టు 1 నుంచి 25శాతం సుంకంతో పాటు, ఈ నెల 27 నుంచి మరో 25శాతం జరిమానాను కలిపి, మొత్తం 50శాతం సుంకాలను భారత ఉత్పత్తులపై విధిస్తున్నామన్న ట్రంప్ ప్రకటనతో మన దేశ పరిస్థితి రెంటికీ చెడిన రేవడి అయింది. కరోనా భయాలు పోయి వాణిజ్యం గాడిన పడుతున్నదనుకుంటున్న దశలో పులి మీద పుట్రలా ట్రంప్ సుంకాలు దాపురించాయి. ఒకవైపు ఐటీ కంపెనీల లే ఆఫ్‌లు, ఎంఎస్ఎంఈల మూసివేతలు కొనసాగుతుండగానే ఇప్పుడీ అమెరికా వాణిజ్య సుంకాల బరువుతో మనదేశంలో నిరుద్యోగ పరిస్థితి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళన కలుగుతున్నది. విదేశాంగ విధానం దేశానికి పట్టుగొమ్మలా ఉండాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ అలీన విధానంతో ప్రపంచంలోనే భారత్‌కు ప్రత్యేక స్థానాన్ని సంపాదించిపెట్టింది. తొలి ప్రధాని నెహ్రూ విధానంతో ప్రతీ ఒక్కరూ మన దేశాన్ని గౌరవించారు. నాటి ప్రచ్ఛన్న యుద్ధ కాలంలోనూ మన దేశం అటు సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలను నెరుపుతూనే ఇటు అమెరికాతోనూ స్నేహ సంబంధాలను కొనసాగించింది. 1971 ఇండో%-%పాక్ యుద్ధ సమయంలోనూ అమెరికా తమ భాగస్వామి పాకిస్థాన్ కోసం మన దేశంపై ఎంత ఒత్తిడి తెచ్చినా, నాటి ప్రధాని ఇందిర ఏ మాత్రం లొంగలేదు. మరో కొత్త దేశంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించేదాకా యుద్ధాన్ని విరమించేది లేదని తెగేసి చెప్పి సాధించింది. ఆ తర్వాత పోఖ్రాన్‌లో తొలి అణుపరీక్షల సమయంలోనూ అదే తెగువను అమెరికాకు చూపించింది భారత్. పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాక అమెరికా%-%రష్యాలతో పాటు ప్రపంచ దేశాలతో మన సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి. అణు పరీక్షలు వద్దని ఆంక్షలు విధించిన అదే అమెరికా 2008లో మన్మోహన్ సింగ్ హయాంలో మనతో అణు ఒప్పందాలు చేసుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాలు విదేశాంగ విధానంలో అనుసరించిన అత్యద్భుత విధానాలు మనకు అందించిన గొప్ప విజయాలు ఇవి. కానీ గత పదకొండేళ్లుగా బీజేపీ హయాంలోని కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కొంత గందరగోళంతో వ్యవహరించింది. ఒక దేశాధినేతగా మరో దేశం అంతర్గత ఎన్నికల అంశాల్లో జోక్యం చేసుకోవడం అవసరం లేనిది. కానీ 2019లో అమెరికాలోని హ్యూస్టన్‌లో 'హౌడీ మోడీ' పేరుతో ఏకంగా అగ్రరాజ్య ఎన్నికల్లో ట్రంప్‌కు, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా మోదీ ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. 2020లో గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' పేర ఆయనతో ర్యాలీ చేయించారు. ఇవి వ్యక్తిగత ప్రతిష్ఠకు, తమ పార్టీ బలోపేతానికి పనికొచ్చాయి కానీ, దేశ ప్రయోజనాలకు కాదన్న సత్యం ఇప్పుడు వారికి బోధపడుతున్నది. మరోవైపు బంగ్లాదేశ్, చివరికి శ్రీలంక, మాల్దీవులు సైతం భారత్‌తో వైరి భావనలో ఉన్నాయి. ఒకవైపు 'మేకిన్ ఇండియా' అనే నినాదాన్ని ఎత్తుకొని, మరోవైపు మార్కెట్లను మన వస్తువులకు మూసేసే విధంగా విదేశాంగ విధానాలు ఉంటే నష్టపోయేది మన ప్రజలే. ఇప్పటికే జీఎస్టీ వసూలుతో కుదేలయిన భారత వస్త్ర పరిశ్రమ ఇప్పుడు అమెరికా సుంకాల పరిధిలోకి రావడంతో పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉంది. ఆక్వా రైతులు అల్లల్లాడుతున్నారు. మరోవైపు రష్యా చమురు ద్వారా దక్కుతున్న ప్రయోజనం వినియోగదారుడికి చేరడమే లేదు. బ్యారెల్ ముడి చమురు 150 డాలర్లు ఉన్నప్పుడే యూపీఏ ప్రభుత్వం రూ.60కి లీటరు పెట్రోలు అందించింది. ఇప్పుడు 80డాలర్లకు దొరుకుతున్నా రూ.110కి పెట్రోలు కొంటున్నారు సామాన్యులు. మరోవైపు ఈ లాభాలు అంబానీ, అదానీల రిఫైనరీల కోసమే అనే వార్తల్నీ మనం చూస్తున్నాం. ఇదే నిజమైతే అటు విదేశాంగ విధానంలో విఫలమై, ఇటు ఆప్త మిత్రులైన గుజరాతీ వ్యాపారుల కోసం దేశాన్నే తాకట్టు పెట్టే స్థితికి వెళ్లడం మోదీ నియంతృత్వ, అసమర్థ పోకడలకు తార్కాణం. అమెరికా సుంకాల యుద్ధం నుంచైనా మోదీ, ఆయన ప్రభుత్వం తీరు మార్చుకోవాలి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఎకానమీగా మారబోతున్నాం అన్న పేరుతో ప్రజల కష్టాన్ని దొంగిలించడం కన్నా మన ఎగుమతుల కోసం ప్రపంచవ్యాప్తంగా ఇతర మార్కెట్లను సృష్టించి ఆ మార్పులో నిజమైన భాగస్వామ్యాన్ని పొందాలి. విదేశాంగ విధానమంటే వ్యక్తిగత ఇమేజ్ బిల్డ్ చేసుకున్నంత ఈజీ కాదని తెలుసుకోవాలి.

# ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు'



మొదటిపేజీ తరువాయి - వ్యవస్థను సిద్ధం చేయాలని ప్రతి కుటుంబానికి ఇచ్చే ఫ్యామిలీ కార్డులో ప్రభుత్వం ఇచ్చే పథకాల వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆధార్ తరహాలో ఫ్యామిలీ కార్డును ఉపయోగించుకోవాలని, కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు అప్?డేట్ చేసుకుంటూ ఉండాలని చెప్పారు. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదని అందరికీ లబ్ధి కలిగేలా అవసరమైతే స్కీమ్?లను రీ-డిజైన్ చేసే అంశాన్నీ పరిశీలిద్దామని అధికారులకు సీఎం చంద్రబాబు తెలిపారు. రైతుల వద్దే ఉల్లిని కొనుగోలు చేయాలి: రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపైనా సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. రైతుల వద్ద క్వింటాకు రూ. 1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని, అలానే కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఆరబెట్టాలని స్పష్టం చేశారు. రేటు వచ్చే వరకూ కమ్యూనిటి హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలని సూచించారు. వచ్చే 10 రోజుల్లో 5000 మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని స్పష్టం చేశారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని, అలానే రైతు బజార్ల సంఖ్యను పెంచటంతో పాటు ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయండి



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలపై దృష్టి సారించిన మంత్రులు... అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు. వర్షాల పరిస్థితిపై హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నది పరీవాహక ప్రాంతాలు, ఇతర లోతట్టు ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను, రహదారులపై కూలిన చెట్లను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. మరోవైపు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో భద్రతా కారణాల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకటి రెండు చోట్ల మినహా పెద్దగా సమస్యలు తలెత్తలేదని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల సమయంలో విద్యుత్ తీగల పట్ల సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశించారు.

# ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి -

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రస్తుతం బ్యారేజ్‌లోకి 4,05,790 క్యూసెక్కుల నీరు వచ్చిందని తెలిపారు. ఈ వరద నీటిని నియంత్రించేందుకు ప్రకాశం బ్యారేజ్‌లోని 66 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో 33 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే ప్రజలు ఈ కేంద్రాలకు తరలిపోవాలని సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ఇళ్లను గుర్తించామని, సచివాలయ సిబ్బంది ఇంటికి వచ్చి సమాచారం ఇచ్చిన వెంటనే పునరావాస కేంద్రాలకు వెళ్లడం మంచిదని సూచించారు.

**ప్రమాదం లేదు**

తిరువూరులో 30 నుండి 40 సెం.మీ. వర్షపాతం నమోదైనప్పటికీ, ఆ నీరు బుడమేరికి చేరినా అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు. ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం ఉన్నప్పుడు బయటకు వెళ్లొద్దని సూచించారు. అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. అప్రమత్తతతోనే ప్రాణాలు కాపాడుకోగలుగుతామని వివరించారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు.

# ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణలు చెప్పాల్సిందే

మొదటిపేజీ తరువాయి - తీవ్ర నిరాశకు నిదర్శనం. ప్రజల నుంచి నిరంతర ఆశీర్వాదం, మద్దతు లభించకపోవడం వల్ల కలిగే నిరాశ ఆ నాయకుల ప్రవర్తనలో స్పష్టంగా కనిపిస్తోంది. బిహార్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. దీనికి తమ ఓటు శక్తితో సమాధానం చెబుతారు' అని ప్రధాన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

**'బిహార్ ప్రజలు ఎప్పటికీ క్షమించరు'**

రాహుల్ గాంధీ మీరు వేదికపై నుంచి ప్రధాని మోదీపై ఉపయోగించిన భాష, చేసిన వ్యాఖ్యలు పూర్తిగా సహించలేనివని బీజేపీ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ అన్నారు. దీనికి మీరు దేశానికి క్షమాపణ చెప్పాలి. అలాగే బిహార్ ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు. ఒక పేదవాడి కుమారుడు, ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి ప్రధాన మంత్రి అయ్యారు. ఈ వాస్తవాన్ని మీరు సహించలేకపోతున్నారు. ఇలాంటి అసూయతో మీరు మీకే నష్టం చేసుకుంటారు' అని అన్నారు.

**'ఆ వ్యాఖ్యలు దేశానికే సిగ్గుచేటు'**

దీనికి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బాధ్యులని సీనియర్ బీజేపీ నేత లోక్‌సభ సభ్యుడు రవి శంకర్ ప్రసాద్ అన్నారు. ఇది కేవలం ప్రధానమంత్రికే కాకుండా భారతీయ సంస్కృతి, విలువలకు కూడా సిగ్గుచేటు అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీ తల్లి ఆయనకు దేశభక్తి, సేవాస్ఫూర్తి విలువలను నేర్పించారు. అదే ఆయనను దేశ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయడంలో మార్గనిర్దేశం చేశాయి. రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలకు బిహార్ ప్రజలు కచ్చితంగా సమాధానం ఇస్తారు' అని అన్నారు.

**అసలేం జరిగిందంటే**

దర్భంగా జిల్లాలో జరిగిన యాత్ర సందర్భంగా చేసిన వ్యాఖ్యల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో మోదీపై అసభ్య పదజాలం ఉపయోగించినట్లు బీజేపీ ఆరోపిస్తోంది. అయితే ఆ వ్యాఖ్యలు చేసిన సమయంలో ఆ వేదికపై రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, తేజస్వీ యాదవ్ పోస్టర్లు ఉన్నప్పటికీ, వారు ఆ సమయంలో వేదికపై లేరు. కానీ ఆ సమయంలోనే స్థానిక కాంగ్రెస్ నాయకుడు నౌషాద్ పేరును కార్యకర్తలు నినాదాలు చేశారు. అయితే దీనిపై ఓ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తను ముజఫర్?పుర్ ర్యాలీకి రాహుల్ గాంధీతో కలిసి 15-20 నిమిషాల ముందే వెళ్లిపోయానని నౌషాద్ తెలిపారు. 'నేను దిల్లీ ఎన్నికల్లో రెండుసార్లు పోటీ చేశా. 20 ఏళ్లుగా పార్టీ కార్యకర్తగా ఉన్నాను. మేం అలాంటి పని చేయం. అయినప్పటికీ ఈ కార్యక్రమం మేమే నిర్వహించినందున నేను క్షమాపణ చెబుతున్నా' అని నౌషాద్ తెలిపారు.

# చైనా పర్యటనకు ప్రధాని మోదీ



మొదటిపేజీ తరువాయి - ప్రధాని మోదీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు. ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ, "గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను" అని 'ఎక్స్' (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. ప్రధాని మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు పీఎంఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

# కూలిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉంది



మొదటిపేజీ తరువాయి - స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం : మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని, రిపేరు చేయకుండా అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మేడారం, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారని చెప్పారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి అని, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలన్నారు. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉందని ఆయన వివరించారు. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయని అన్నారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం పలు సూచనలు చేశారు. మూడు బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోతలు క్షేమం కాదని ఎన్డీఎస్?ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ)చెప్పిందన్నారు. నీరు నిల్వచేశాక మొత్తం కూలిపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని రేవంత్ వెల్లడించారు. "గోదావరి జలాల విషయంలో శ్రీపాద ఎల్లంపల్లి గుండెకాయ, జంక్షన్ లాంటిది. ఎటువైపు నీళ్లు కదిలించాలన్నా, పంపు చేయాలన్నా ఇదే కీలకం. సాంకేతికంగా ఎట్లా సలహా తీసుకోవాలి, ఎట్లా పూర్తి చేయాలనే దాని ప్రకారం ప్రభుత్వం పనిచేస్తుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులను ఒకేరకమైన సాంకేతిక నైపుణ్యంతో కట్టారు. అన్నింటికి ఒకే రకమైన సమస్య ఉంది. ఎవరో కోరుకున్నారని ఎత్తిపోస్తే చాలా గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం 80వేల పుస్తకాలను చదవలేదు. అన్ని పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. అతి తెలివితేటలతో మామ, అల్లుడు ఒకాయన స్వాతిముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు"- రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

# సిరిసిల్లలో వరద బీభత్సం హెలికాప్టర్లతో ఐదుగురిని కాపాడిన ఆర్మీ



మొదటిపేజీ తరువాయి - విషయం తెలుసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి, బాధితులను కాపాడేందుకు తక్షణమే హెలికాప్టర్లను పంపాలని విజ్ఞప్తి చేశారు. బండి సంజయ్ అభ్యర్థనపై రాజ్‌నాథ్ సింగ్ వెంటనే స్పందించి, సహాయక చర్యల కోసం రెండు హెలికాప్టర్లను పంపాలని రక్షణ శాఖ అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్లు ఘటనా స్థలానికి చేరుకోవడానికి ముందు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి. గీతే ఆధ్వర్యంలో అధికారులు డ్రోన్ల సహాయంతో బాధితులకు ఆహార పొట్లాలు, నిత్యావసరాలను అందించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బుధవారం బాధితులతో ఫోన్‌లో మాట్లాడి, వారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పారు. సహాయక చర్యల సమన్వయంపై ఐఏఎఫ్ ఎయిర్ కమోడోర్ వి.ఎస్. సైనీ, గ్రూప్ కెప్టెన్ చటోపాధ్యాయలతో బండి సంజయ్ సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా హెలికాప్టర్ల రాక ఆలస్యమైందని, నాందేడ్, బీదర్ వంటి ప్రత్యామ్నాయ కేంద్రాల నుంచి వాటిని తరలించేందుకు ప్రయత్నిస్తున్నామని వారు వివరించారు. సహాయక చర్యలు పూర్తయినప్పటికీ, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆ రెండు హెలికాప్టర్లు సిరిసిల్లలోనే ఉంటాయని మంత్రి తెలిపారు. తక్షణమే స్పందించి సహాయం అందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే



మొదటిపేజీ తరువాయి - ఏరియల్ సర్వే ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వీటిని పరిశీలించారు. అనంతరం కామారెడ్డిలో అధికారులతో వరద పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# రేవంత్ రూపంలో ఉన్న వినాయక విగ్రహాన్ని తొలగించాలని రాజాసింగ్ డిమాండ్



మొదటిపేజీ తరువాయి - వేడుకల సందర్భంగా గోషామహల్ నియోజకవర్గంలోని అఫూపురాలో తెలంగాణ ఫిషరీస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డిని పోలినట్లుగా రూపొందించారు. ఈ విషయం తెలుసుకున్న రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. "సీఎం రేవంత్ రెడ్డి దేవుడు కాదు, ఆయన రూపంలో విగ్రహం పెట్టడం సరికాదు" అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఈ విగ్రహాన్ని, మండపాన్ని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. ముఖ్యమంత్రిపై గౌరవంతోనే విగ్రహం పెట్టి ఉండవచ్చుని, కానీ ఇలాంటి చర్యలు హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. మత విశ్వాసాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు.

# భారీ వర్షాలతో జిల్లాల్లో అలర్ట్..!

- మంత్రులు, అధికారులకు హెచ్చరికలు జారీ.

**అమరావతి ఆగస్టు 28:**
రాష్ట్రంలో భారీ వర్షాల ప్రభావం ఇవాళ కూడా కొనసాగుతోంది. ముఖ్యంగా దక్షిణ కోస్తా జిల్లాల్లో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయి. వీటి ప్రభావంతో నదుల్లో భారీగా నీరు వచ్చి చేరుతోంది. కృష్ణా, గోదావరి జిల్లాల్లో ఉన్న రెండు నదీ పరివాహక ప్రాంతాల్లోనూ అధికారులు అలర్ట్ అయ్యారు. ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రులు అనిత, సత్యప్రసాద్ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. కృష్ణా నదిలో వరద ప్రవాహం పెరుగుతుండటంతో ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.05 లక్షల క్యూ సెక్కులుగా ఉంది. కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదిపరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ విభాగం హెచ్చరికలు చేసింది. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 3.06, ఔట్ ఫ్లో 3.62 లక్షల క్యూసెక్కులుగా ఉంది.





నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.69, ఔట్ ఫ్లో 3.17 లక్షల క్యూసెక్కులుగా ఉంది. పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 3.13, ఔట్ ఫ్లో 3.72 లక్షల క్యూ సెక్కులుగా నమోదవుతోంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4 లక్షలు దాటి పోయింది. దీంతో వినాయక నిమజ్జనాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా లో తట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. అటు గోదావరి లోనూ నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం వద్ద ఇన్, ఔట్ ఫ్లో రెండూ 5.31 లక్షల క్యూసెక్కులుగా ఉంది రేపటికి దాదాపు మొదటి హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉందని చెప్తున్నారు. కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు. ఉపరితల అవర్తనం ప్రభావంతో కోస్తాంధ్రకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో ఎక్కడిక్కడ అధికారులంతా సహాయ చర్యలకు సిద్దంగా ఉండాలన్నారు. ఉత్తరాంధ్ర, అల్లూరి, ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రకాశం బ్యారేజీ నుండి 3 లక్షల క్యూ సెక్యులకు పైగా నీరు వస్తుండడంతో కృష్ణా నది పరిహార ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. లో తట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. కోస్తాంధ్ర తీరంలో అల్పపీడనం నేపథ్యంలో మత్స్యకారులెవ్వరూ వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. అటు భారీ వర్షాల పై హెూంమంత్రి అనిత కూడా సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి అనిత, వర్షాల పై అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## రైతు బజార్లలో ఉల్లి విక్రయానికి చర్యలు తీసుకోండి



**అమరావతి, ఆగస్టు 28:**
రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్ల పై రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుహొగురువారంహొసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. నేటి నుంచే రైతుల నుంచి క్వింటాకు రూ.1,200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉల్లి పంటను తక్షణమే కొనుగోలు చేసి నిల్వ చేయాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లను అద్దెకు తీసుకుని ఉల్లిని ఆరబెట్టాలని ఆదేశాలు జారీ చేశారుహొసీఎం చంద్రబాబు. ఉల్లికి రేటు వచ్చే వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేయడానికి రైతులకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. వచ్చే పది రోజుల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందనిహొఅధికారులుహొవివరించారు. కొనుగోలు చేసి ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లల్లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తక్షణం ఉల్లిని కొనుగోలు చేసి రైతులకు నష్టం రాకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రైతు బజార్ల సంఖ్యను పెంచటంతో పాటు ఆధునీకికరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారుహొసీఎం చంద్రబాబు.


# ఘనంగా పయిల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

**పరవాడ, పెన్ సత్తా, ఆగస్టు 28:**
స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి పార్లిమెంట్ సహాయ పరిశీలికులు పయిల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, మాజీ ఉప ముఖ్యమంత్రి, పీఏసీ సభ్యులు బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్ రాజ్, కరణం ధర్మశ్రీ, తయినాల విజయకుమార్, అరకు పార్లమెంట్ పరిశీలుకులు బొడ్డెడ ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేయించి, శాలువాలతో సత్కరించి, గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పయిల శ్రీనివాసరావు పది మందికి తోడుగా నిలిచే వ్యక్తిత్వం కలవారని, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించడానికి ఎప్పుడూ ముందుంటారు. ఆయనలో ఉన్న పట్టుదల, సేవా తపన తోనే పార్టీకి, ప్రజలకు మరింత మేలు జరుగుతోందన్నారు. భవిష్యత్తులో ఆయన రాజకీయంగా మరిన్ని ఉన్నత స్థానాలు చేపట్టి ప్రజాసేవలో నిలవాలని కోరుకుంటున్నాను అన్నారు.



ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు కలగాలని మనసారా కోరుకుంటున్నాను తెలిపారు. పి.ఎ.సి సభ్యులు బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ శ్రీను పార్టీకి విశ్వసనీయ మైన నాయకుడు. నిబద్ధతతో పనిచేసే ఆయన లాంటి వ్యక్తులు ఉండటం పార్టీకి గొప్ప బలం. పరవాడలో పార్టీ కి ఆయన చేస్తున్న కృషి అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ప్రజలతో కలిసిపోతూ, వారి కష్ట సుఖాల్లో భాగస్వామ్యం అవుతున్నారు. ఆయన జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అదీప్ రాజ్ మాట్లాడుతూ శ్రీనివాసరావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, రాజకీయంగా మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని, ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు. పదిమందికి మంచి చేసే వ్యక్తిత్వం శ్రీను ది అని పార్టీకి ఒక ఆస్తి అని పేర్కొన్నారు. అనంతరం పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వుడా మాజీ చైర్మన్ రవిరాజ్, పరవాడ జడ్పీటీసీ పి.ఎస్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జై రాం, సబ్బవరం ఎంపీపీ బొకం రాము నాయుడు, సూర్యకుమారి, యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, పెందుర్తి జడ్పీటీసీ ఇప్పిలి కనకరాజు, జాతీయ బి.సి సంఘం అధ్యక్షులు కోటన రాము, ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల వైస్ ఎంపీపీలు బూస అప్పల రాజు, బంధం నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వైసిపి ముఖ్య నాయకులు, పయిల అభిమానులు, బొంకులదిబ్బ యూత్ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుగాలి కేసును గాలి కొదిలేసిన పవన్ కల్యాణ్ : సుగాలి తల్లి పార్వతి



**విజయవాడ, పెన్ సత్తా, ఆగస్టు 28:**
సుగాలి ప్రీతి తల్లి పార్వతి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పదో తరగతి దళిత విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసులో ఎన్నికల ముందు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన పవన్ కల్యాణ్ గెలిచాక గాలి కొదిలేశారని ఆమె మండి పడ్డారు. సుగాలి ప్రీతికి నమ్మకం ద్రోహం పేరుతో విజయవాడలో సుగాలి పార్వతి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుగాలి పార్వతి మాట్లాడుతూ మొదటి సంతకం సుగాలి ప్రీతి ఫైల్? పై చేస్తామని పవన్ చెప్పారని, 14 నెల లైనా ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆగ్రహించారు. తన కూతురికి న్యాయం చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం వీల్ చైర్ ఆందోళనకు సిద్ధమైతే పోలీసులు అనుమతి ఇవ్వలేదని తెలిపారు. సెప్టెంబర్ 4 న జరిగే ఏపీ కేబినేట్ సమావేశంలో ఈ కేసు పై చర్చించాలని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయకపోతే జనసేన కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. ఈ కేసులో నిందితులు ఆధారాలను కనపడకుండా చేస్తున్నారని మండి పడ్డారు. హెూం మంత్రి కి, శ్రీకాంత్ పెరోల్? పై ఉన్న శ్రద్ధ తమ విషయంలో లేదని మండి పడ్డారు. గిరిజనులు ఓట్ల కోసమే పనికొస్తారా? అని ఆమె ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి జరిగిన అన్యాయం పై డిజిటల్ క్యాంపెయిన్ చేస్తానని తెలిపారు. సుగాలి ప్రీతి మృతి పై సీబీఐ విచారణ చేయించాలని సుగాలి ప్రీతి తల్లి పార్వతి డిమాండ్ చేశారు.

# గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ని సందర్శించిన రాయిపాటి శైలజ



**పరవాడ, పెన్ సత్తా, ఆగస్టు 28:**
రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయిపాటి శైలజ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పరవాడలో విద్యార్థిని పై జరిగిన అనుచిత ప్రవర్తన పై గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ సందర్శించడం జరిగింది. గురువారం పరవాడ లోని కాలేజీ లో సదరు బాధిత విద్యార్థినిని స్వయంగా కలిసి మాట్లాడటం జరిగింది. విద్యార్థినిలతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. సదస్సులో భాగంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, విధ్యార్థినిలు ఇలాంటి సంఘటనలు కాలేజీలలో లేదా, తమ పరిసర ప్రాంతాలలో లేదా, వేరెక్కడయిన ఎదురైనప్పుడు ధైర్యముగా వుండాలనీ, చట్టాల పై అవగాహన ఉన్నట్లయితే ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని, కావున ప్రతి ఒక్కరూ చట్టాల పై పూర్తి అవగాహన కల్పించుకోవాలని తెలియజేశారు. అలాగే మహిళా శిశు సక్షేమశాఖ ద్వారా అందించే సేవలు గురించి, ఆడపిల్లలు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ద్వారా కల్పించబడే అవగాహన సదస్సులు గురించి క్లుప్తంగా వివరించారు. భేటీ బచావో, భేటీ పడావో ప్రాముఖ్యత గురించి, బాల్య వివాహాల నిర్మూలన, తద్వారా వచ్చేఫలితాలు గురించి అవగాహన కల్పించారు. మహిళలకు కానీ ఆడవాళ్లకు కానీ భద్రత విషయంలో ఏ రకమైన ఇబ్బంది కలిగిన వారికి వారి ఇబ్బందిని బట్టి ఏ ఏ డిపార్ట్మెంట్స్ ఎలాంటి సర్వీసెస్ ఇస్తున్నాయి అనే విషయాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరవాడ డిఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఆడపిల్లలు, మహిళల కోసం అందించే సేవలు గురించి, అలాగే ఉమెన్ హెల్ప్ లైన్ 181 గురించి, అలాగే పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 100, 101, 1098 చైల్డ్ లైన్ గురించి 1930 సైబర్ క్రైమ్ గురించి ఇలా ప్రతి హెల్ప్ లైన్ నెంబర్ ని చెప్తూ వాటి యొక్క ఉపయోగాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మహిళా కమిషన్ మెంబర్ గద్దం ఉమా మాట్లాడుతూ ఆడపిల్లలు చాలా ధైర్యంగా ఉండాలని, వారికి జరిగిన ఇబ్బందులు కానీ, ఆ వాంఛిత ఘటనలు కానీ ధైర్యంగా ఎదుర్కోవాలని, సమస్యని ప్రతిఘటించాలని వారిలో ధైర్యాన్ని నింపి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అనకాపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి లైజనింగ్ ఆఫీసు గా వ్యవహరించడం జరిగినది. సీడీపీఓ సబ్బవరం, పరవాడ సిఐ, కాలేజీ ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ ఇంచార్జి అధికారి మద్దిలి వినోద్ బాబు, పరవాడ తహసీల్దార్, ఇతర అధ్యాపకులు పాల్గొనటం జరిగింది.

## స్థావరం మార్చిన పెద్దపులి

చిట్వేలి టైగర్ ప్రాజెక్టు కారిడార్‌లో నాలుగు నెలలుగా పెద్దపులి సంచరిస్తోందని ఫారెస్టు రేంజ్ అధికారి ధీజర్ పెరుమాళ్లు తెలిపారు. పెనుశిల నరసింహ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలోని కెమెరాల్లో పెద్దపులి సంచారం దృశ్యాలు నమోదైనట్లు చెప్పారు. నాగార్జున సాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ నుంచి చిట్వేలి కారిడార్‌లోకి ఈ పెద్ద పులి ప్రవేశించినట్లు తెలిపారు. సదరు రేంజ్‌లో పులుల సంఖ్య దాదాపు 86 దాటిందని.. ఈ క్రమంలో కొత్త ప్రదేశాలను వెతుక్కుంటూ పెద్దపులి ఇక్కడికి వచ్చి ఉంటుందని ఆయన వివరించారు.



# అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్జీవోల పాత్ర కీలకం

- శ్రీనివాస రాజమణి, ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్, ఎస్ ఆర్ యు-జివిఎంసి





**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 28:**
అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్జీవోల పాత్ర కీలకం అని ఎస్ ఆర్ యు-జివిఎంసి ప్రోజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి అన్నారు. గురువారం ఉదయం విశాఖ ద్వారకానగర్ లోని పౌర గ్రంథాలయంలో వైజాగ్ ఎన్జిఒ ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. జివిఎంసి నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు అన్నీ భాగస్వామ్యులు కావాలని కోరారు. తమ సస్టైనబుల్ రెజిలియన్స్ యూనిట్ అందిస్తున్న సేవలు వివరించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సుశాంత్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు ఏ విధంగా సేకరించవచ్చు అనే అంశం పై వివరించారు. కాలేశ్వర రావు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు ఏ ఏ పుస్తకాలు నిర్వహించాలి, అకౌంట్స్ నిర్వహణ, ఆడిటింగ్ నిర్వహించడం తదితర అంశాలు గురించి వివరించారు. బాలల హక్కుల పై పనిచేస్తున్న చిట్టిబాబు మాట్లాడుతూ బాలలతో పనిచేస్తున్న సంస్థలు ఏ ఏ రిజిస్ట్రేషన్లు చేయించాలి, ఏ ఏ పుస్తకాలు నిర్వహించాలి, ఏ ప్రభుత్వ శాఖలను సంప్రదించాలి తదితర అంశాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఎన్జీవో ఫోరం అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, కార్యదర్శి జె వి రత్నం, కోశాధికారి అబ్దుల్ మునీర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ భాస్కర్ రావు, డాక్టర్ శశి ప్రభ, నిర్వ ప్రకాశరావు, ప్రజ్ఞాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రా పాలకుల వైఫల్యం జంఝావతికి శాపం...!

**-50 ఏళ్ళుగా ఎన్నికల హామీకే వాడుకున్నారు.**


**పార్వతీపురం, పెన్ సత్తా, ఆగస్టు 28 :**

ఆంధ్ర పాలకుల వైఫల్యం జంఝావతికి శాపమని జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్, ఉత్తర ఆంధ్ర చెరువుల పరి రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు అన్నారు. గురువారం ఆ సమితి కో కన్వీనర్ వంగల దాలినాయుడు తో కలిసి ఒడిస్సా లో ఉన్న జంఝావతి ముంపు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు జంఝావతి పూర్తి స్థాయి ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఒడిస్సా లోని 10 గ్రామాలు ముంపునకు గురవుతాయని, ఆ పది గ్రామాల ఒడిస్సా సమస్య సాకుగా చెబుతూ పాలకులు ఇన్నాళ్లు పబ్బం గడుపుకున్నారన్నారు. జంఝావతి ఒడిశా ముంపు గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకుందామన్న ఉద్దేశంతో జంఝావతి ఒరిస్సా ముంపు గ్రామాలైన నగుళ్ళవలస, జయకోట, తాడివలస, దిగువ బొతడా పల్లి, హటిగడ, ఎగువ బొతడాపల్లి, సనబంకిడి, బారాబంకిడి, అంబవలస, చెక్కవలస తదితర గ్రామాలలో పర్యటించామన్నారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలతో మాట్లాడితే పూర్వం ఎప్పుడో ఆంధ్ర వాళ్లు కొలతలకు వచ్చారన్నారు. అప్పట్లో జంఝావతి నీరు గ్రామాలను ముంపు చేస్తుందని, గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని తమకు



చెప్పారన్నారు. తాము కూడా ఇల్లుకు ఇల్లు, భూమికి భూమి ఇలా కోల్పోయిన అన్నింటికీ పరిహారం ఇస్తే ఖాళీ చేసేందుకు అప్పట్లో సిద్ధమయ్యామన్నారు. అప్పట్లో జంఝావతి నది పై రెండు చోట్ల వంతెనల నిర్మాణం కూడా చేపట్టాలని కోరినట్లు తెలిపారు. అయితే అప్పటినుంచి ఆంధ్ర పాలకులు గానీ అధికారులు గానీ అలికిడి లేదన్నారు. ఈ విషయ మై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న తాము సిద్ధమేనని ప్రజలు అంగీకరించారన్నారు. గత 50 ఏళ్లుగా ఆంధ్ర పాలకులు జంఝావతి ప్రాజెక్టును ఎన్నికల హామీగానే వాడుకున్నారు తప్ప, ఏమాత్రం ప్రయత్నించిన జంఝావతి ప్రాజెక్టు ఈ పాటికే పూర్తి స్థాయిలో పూర్తయ్యేదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అప్పటి నుండి ఇప్పటివరకు జంఝావతి నీరు పూర్తిగా రైతులకు అందితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందేదన్నారు. వలసలు ఉండేవి కాదన్నారు. చిన్న ప్రయత్నం చేయకపోవడం వల్ల జంఝావతి గత 50 ఏళ్లుగా కలగానే మిగిలిందన్న ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని మిగతా ప్రాంతాల పాలకుల పనితీరును ఈ ప్రాంత పాలకులు పాటించాలని, వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చుక్క నీరు వృధాగా కాకుండా ఉండేందుకు కృష్ణా జలాలు, పోలవరం ప్రాజెక్టు తదితర వాటి పై అక్కడ పాలకులు పెట్టే శ్రద్ధలో ఇక్కడ పాలకులు 10 శాతం పెట్టిన జంఝావతి పూర్తయ్యేదన్నారు. ఈ సందర్భంగా ఒడిస్సా లోని జంఝు వతి నదిని, ఉప గెడ్డలను పరిశీలించారు. ఎంత నీరు వృధాగా పోతోందోనని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ మైన జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఎందుకంటే ఒడిస్సా, ఆంధ్ర, కేంద్రంలో కూటమికి అనుకూల ప్రభుత్వాలు ఉండటం వలన జంఝావతి సమస్య పెద్ద లెక్క కాదన్నారు. జంఝావతి సమస్యను పరిష్కరించి రైతులకు మేలు చేయాలన్నారు. అప్పట్లో జంఝావతి నది పై వంతెన అడిగిన ఒడిస్సా ప్రభుత్వం, ఆంధ్ర స్పందించకపోవడంతో వారే నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇది ఆంధ్రాకు సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు ప్రయత్నం చేయాలన్నారు. జంఝావతి ప్రాజెక్టు పూర్తిస్థాయి సాధన కోసం తమ సమితి నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

# నానో బనానా' ఎఐ ఫొటో ఎడిటింగ్ టూల్



బిజినెస్ డెస్క్ : గూగుల్ తన జెమిని యాప్ లో 'నానో బనానా' (జెమిని 2.5 ఫ్లాష్ ఇమేజ్ ) అనే కొత్త జనరేషన్ ఫొటో ఎడిటింగ్ టూల్ ను గురువారం విడుదల చేసింది. నానో బనానా ను గూగుల్ డీప్ మైండ్ రూపొందించింది. ఈ టూల్ ప్రపంచం లోనే అత్యుత్తమ ఇమేజ్ ఎడిటింగ్ టూల్స్‌లో ఒకటిగా గూగుల్ పేర్కొంది. జెమిని వినియోగదారులందరూ ఈ యాప్ ను సులభంగా యాక్సెస్ చేయవచ్చని తెలిపింది. ఈ టూల్ పెంపుడు జంతువులు, వస్తువులను తమకు నచ్చిన విధంగా విభిన్న స్టైల్స్‌లో మార్పులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ టూల్ ని వినియోగదారులకు సూచిస్తూ ఇటీవల గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ ఎక్స్‌లో మూడు బనానా ఎమోజీలను అప్ లోడ్ చేసిన సంగతి తెలిసిందే. ఇంటర్నేషనల్ డాగ్ డే సందర్భంగా ఈ టూల్ ను వినియోగించి రూపొందించిన తన పెంపుడు కుక్క జెఫ్రీ ఫొటో లను సుందర్ పిచాయ్ విడుదల చేశారు. అలల పై సర్ఫింగ్ చేస్తున్నట్లు, కౌబారు హ్యాట్ ధరించడం, సూపర్ హీరో గా, చెఫ్ గా విభిన్న స్టైల్స్‌లో విడుదల చేశారు. అత్యాధునిక ఇమేజ్ జనరేషన్ ఎడిటింగ్ మోడల్ అయిన నానో బనానాను పరిచయం చేయడానికి సంతోషిస్తున్నాము అని గూగుల్ తన బ్లాగులో పేర్కొంది. ఈ యాప్ ను ఒక ఫొటోను పలు ఫొటో లుగా, ఒక కథలో పాత్రను విశ్లేషించేలా చేయవచ్చని, సాధారణ భాషతోనే అవసరమైన మార్పులు సూచించవచ్చని తెలిపింది. డిజైన్ మిక్సింగ్ కోసం కూడా ఈ యాప్ ను వినియోగించవచ్చని వెల్లడించింది. ఒక ఫొటోలో ఇష్టపడిన ఆకృతిని మరో ఫొటో లోకి సులభంగా అప్ లోడ్ చేయవచ్చని పేర్కొంది.

# ప్రతి ఇంటికి భరోసా సీఎం సహాయనిధి ద్వారా 4.51 కోట్లు లబ్ధిదారుల చేతికి

**-ప్రతి కుటుంబం ఆరోగ్య భద్రత మా ప్రభుత్వ లక్ష్యం మంత్రి సత్య కుమార్**

**-ఆరోగ్య భద్రతతో పాటు అభివృద్ధి దిశగా ధర్మవరం**

**ధర్మవరం, పెన్ సత్తా, ఆగస్టు 28 :-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ గురువారం ధర్మవరం పట్టణం లోని ఎన్డీఏ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 58 మంది లబ్ధిదారులకు రూ. 55 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. అదే విధంగా ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రత మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోంది. గత 14 నెలలలో ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్‌ఓసిల ద్వారా ఇప్పటికే 3.96 కోట్ల ఆర్థిక సహాయం



అందించాం. ఇవాళ్టి పంపిణీ అయిన 55 లక్షలు కలిపి ఇప్పటి వరకు మొత్తం 4.51 కోట్లు లబ్ధిదారుల ఆరోగ్య సంరక్షణ కోసం అందించాం. ఇది మా బాధ్యత మాత్రమే కాదు, ప్రజల పట్ల మా అంకితభావానికి నిదర్శనం కూడా. అభివృద్ధి పనుల గురించి మాట్లాడుతూ, హంద్రీ నీవా కాలువ ద్వారా ముదిగుబ్బ, బత్తలపల్లి మండలాల పరిధి లోని 17 చెరువులకు నీరు అందించే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. అదనంగా, ఇంకా పలు గ్రామాలను గుర్తించి వాటి లోని చెరువులను కూడా నింపే విధంగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. దీనికి సంబంధించి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో, సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీటి కొరతను నివారించి, రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు పిలుపునిస్తూ నియోజకవర్గం లోని ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కృషి చేయాలి. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మీ పక్కనే ఉంది. కాబట్టి వ్యవసాయ పనుల్లో నిమగ్నమై, ఫ్యాక్షన్ భావజాలం నుంచి బయటపడుతూ మీ భవిష్యత్తును మరింత బలంగా నిర్మించుకోవాలి. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, తాడిమర్రి మండల అధ్యక్షులు రామ్మోహన్, ముదిగుబ్బ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, గిర్రాజు నగేష్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ వి.ఈశ్వరరావు కుటుంబానికి చేయూత

**-2,12,200 ఆర్థికసాయం చెక్కును అందించిన జిల్లాఎస్పీ తుహిన్‌సిన్హా.**



**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్టు 28:**

అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వి.ఈశ్వర రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో, వారి కుటుంబానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా 2,12,200/- ఆర్థిక సహాయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. ఈ ఆర్థిక సాయం డెత్ రిలీఫ్ ఫండ్, కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ ఫండ్, మంత్లీ సబ్‌స్క్రిప్షన్ సంబంధించిన నగదు చెక్ ను హెడ్ కానిస్టేబుల్ భార్య వి.పద్మ కి జిల్లా ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది కన్నుమూయడం బాధాకరమని పేర్కొంటూ, పోలీసు శాఖ పూర్తిగా అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బి.రామకృష్ణ పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన.





**సింహాచలం, పెన్ సత్తా, ఆగస్టు 28:**

సింహాచలం ఆలయ వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ పుష్పార్చన అత్యంత వైభవంగా జరిగింది. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేద పండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యా లతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వ హించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత గోవింద రాజు స్వామి ని సర్వాంగ సుందరంగా అలంక రించి, ఆలయ కల్యాణ మండ పములో వేదిక పై అధీష్టింప జేసి, వేద మంత్రాలు, నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ స్వామి కి స్వర్ణ పుష్పార్చన సేవ నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# వాట్సాప్ కు ట్రాఫిక్ చలానాలు వస్తున్నాయా..!

**-పొరపాటున కూడా క్లిక్ చేయొద్దు, బీకేర్ ఫుల్**

**విజయవాడ, పెన్ సత్తా, ఆగస్టు 28:**

విజయవాడలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ఈ-చలానా పేరుతో ఓ యువకుడి కి ఏపీకే ఫైల్ పంపి రూ. 1.78 లక్షలు కాజేశారు. నందమూరి నగర్ కు చెందిన బాధితుడు ఫైల్ క్లిక్ చేయగానే క్రెడిట్ కార్డుల నుంచి డబ్బులు మాయమయ్యాయి. పోలీసులు ఏపీ కే ఫైల్స్ పట్ల అందరూ అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింక్ లను క్లిక్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు పలు ప్రభుత్వ శాఖల పేరుతో పెరిగిపోయాయి. సైబర్ నేరగాళ్లు కొత్త, కొత్త మార్గాల్లో జనాల్ని బురిడీ కొట్టిస్తున్నారు. డిజిటల్ అరెస్ట్, మొబైల్ కు లింక్ లు, గిఫ్ట్ లు, ఆఫర్ల పేరుతో మోసాల పట్ల కొంతమేర ప్రజలు అప్రమత్త మవుతుండగా మోసగాళు కొత్తకొత్త దారుల్లో ప్రజలను ముంచేస్తున్నారు. అయితే వీటి పై ప్రజల్ని పోలీసులు ఎప్పటి కప్పుడు అలర్ట్ చేస్తున్నారు. ప్రజలు సైబర్ నేరాలపట్ల అవగాహనతో ఉంటున్నారు. అయితే సైబర్ కేటుగాళ్లు ఇటీవల కాలంలో ఏపీకే ఫైల్స్‌తో జనాల్ని బోల్తా కొట్టిస్తున్నారు. పథకాలు, వాహనాల చలానాలు, ప్రభుత్వం నుంచి పంపిస్తున్నట్లుగా ఏపీకే ఫైల్స్ పంపించి ముంచేస్తున్నారు. తాజాగా విజయవాడకు చెందిన యువకుడు సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోయారు. విజయవాడ అజిత్ సింగ్ పోలీస్ స్టేషన్ పరిధి లోని నందమూరి నగర్‌లో ఓ




యువకుడు నివాసం ఉంటున్నాడు, ఆయన వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో ఈ నెల 22 న ఆయన వాట్సాప్ కు ఈ-చలానా పేరుతో ఓ మెసేజ్ వచ్చింది. వాహనానికి సంబంధించి చలానా కావడంతో ఆ యువకుడు అలర్ట్ అయ్యారు. వెంటనే ఆ ఏపీకే ఫైల్ ను క్లిక్ చేశారు. ఆ వెంటనే ఆ యువకుడి రెండు క్రెడిట్ కార్డుల నుంచి మూడు విడతలుగా రూ. 1.78 లక్షలు మాయం అయ్యాయి. రూ. 47,097, రూ. 65,777, రూ. 65,777 చొప్పున డబ్బులు కట్ అయినట్లుగా మెసేజ్‌లు వచ్చాయి. అప్పుడు కానీ ఆ యువకుడికి సైబర్ మోసం జరిగిందని అర్థంకాలేదు. వెంటనే అతడు తన క్రెడిట్ కార్డుల్ని బ్లాక్ చేయించారు. వైరస్ ఉన్న ఏపీకే ఫైల్స్‌ను యువకుడికి పంపారు, దాన్ని క్లిక్ చేసిన వెంటనే యువకుడి మొబైల్ సైబర్ నేరగాళ్ల ఆధీనం లోకి వెళ్లిపోయింది, ఇంకే ముంది మొబైల్‌లో ఉన్న సమాచారాన్ని లాగేశారు. అతడి క్రెడిట్ కార్డుల నుంచి డబ్బులు నొక్కేశారు. యువకుడు వెంటనే స్పందించి కార్డులు బ్లాక్ చేయించ బట్టి సరిపోయిందని, లేకపోయి ఉంటే మొత్తం డబ్బులు మాయం చేసేవారని పోలీసులు చెబుతున్ననారు. ఒకవేళ ఎవరికైనా వాహనాలకు సంబంధించి చలానా పేరుతో వాట్సాప్ కు ఏపీకే ఫైల్స్, ఇతర సమాచారం వస్తే జాగ్రత్తగా ఉండాలని అలర్ట్ చేశారు. ఏపీకే ఫైల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఏపీలో ఇటీవల సైబర్ నేరగాళ్లు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల పేరుతో అమాయకుల్ని మోసం చేసిన సంగతి తెలిసిందే.

# విజయవాడలో కుండపోత వర్షాలు..!

-విజయవాడ సమీపంలో బుడ మేరుకు వరద
-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ క్లారిటీ ఇచ్చారు
-మున్నేరుకు వరద వస్తోంది.. సమస్య లేదు



**విజయవాడ, పెన్ సత్తా, ఆగస్టు 28:**
ఎన్టీఆర్ జిల్లాలో బుడ మేరు వరద ప్రవాహం నియంత్రణ లోనే ఉందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఖమ్మం, వరంగల్ వర్షాలతో మున్నేరుకు వరద వస్తున్నా, ఏపీలో పరిస్థితి అదుపు లోనే ఉందన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి, 95 గ్రామాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. హెూంమంత్రి అనిత అధికారులతో సమీక్షించి, కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లాలో వరద పరిస్థితి, బుడమేరుకు వరద పై ఏపీ హెూంమంత్రి అనిత, ఇతర అధికారులు ఆరా తీశారు. బుడమేరు దగ్గర వరద లేదని, నీటి ప్రవాహం నియంత్రణ లోనే ఉందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఖమ్మం, వరంగల్ వర్షాలతో మున్నేరుకు వరద వస్తున్నా, బుడమేరు దగ్గర వరద పరిస్థితి ఏమీ లేదని, ఏపీలో ఇబ్బంది లేదన్నారు. పరిస్థితి అదుపు లోనే ఉందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారని 95 గ్రామాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోతుల వాగు, నల్ల వాగు వద్ద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోందన్నారు. కొండ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని ఆయన సూచించారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉ ందన్నారు. ఏపీలో వర్షాల పై హెూంమంత్రి అనిత అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఆమె కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడారు, జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సహాయక చర్యల కోసం సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రమాదకర హెూర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల వల్ల విద్యుత్ సమస్యలు తలెత్తిన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి ఎంపీ పుట్టా

- అధికారులు, ప్రజలకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన.
- జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు, ఆరెంజ్ అలెర్ట్.



**ఏలూరు,పెన్ సత్తా, ఆగస్టు 28:**
అల్పపీడనం – వాయుగుండం ప్రభావంతో వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. మరో వైపు గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పునరావాసం, రక్షణ చర్యలు చేపట్టాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ?గోదావరి పరివాహక మండలాల్లోని గ్రామాలలో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా, ప్రజలు నది తీరాలకు దగ్గరగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలూరు జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ జారీ, గత అనుభవాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను కోరారు. ?కుక్కునూరు, వేలేరుపాడు సహా ఏలూరు జిల్లాలో వరద ప్రభావిత మండలాలు, లో తట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఏలూరు పట్టణంతో పాటు జిల్లా అంతటా ఎక్కడా డెంగ్యూ, మలేరియా, జ్వరాలు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైన మందులు ప్రజలకు అందించాలని ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు ?శుద్ధి చేసిన తాగు నీరు, పాలు, పాల పొడి, అత్యవసర మైన మందులు, ఆహార సరఫరా తక్షణమే అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఎంపీ సూచించారు. జలవనరులు, అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య శాఖలతో సమన్వయం చేస్తూ అత్యవసర సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను సంప్రదించాలని, తమ సమస్యలను వెంటనే తెలియజేయాలని, వరద ఉధృతి పూర్తిగా తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజలకు సూచించారు. ?అత్యవసరం అయితే ఏలూరు కలెక్టరేట్ వద్ద కంట్రోల్ రూమ్ నెంబర్ 1800-233-1077, 94910 41419 ఫోన్ నెంబర్ల లేదా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయ నంబర్స్ ౦91 96181 94377, ౦91 98855 19299 కు ఎవరైనా కాల్ చేయవచ్చని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# విద్యుత్ సంస్కరణ చట్టాలు రద్దు చేయాలి సీపీఎం




- అమరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి.
- సీతానగరం లో వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ.

**సీతానగరం, పెన్ సత్తా, ఆగస్టు 28:**
విద్యుత్ సంస్కరణ చట్టాల అమలుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ, ఆదానీ లకు ప్రజల సంపదను అంటగట్టే ప్రయత్నం చేస్తుందని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యమానికి 25 ఏళ్లు నిండిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం సీతానగరం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట అమరుల త్యాగాల స్ఫూర్తికై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆగస్టు 28 వ తేదీన బషీరాబాద్లో పెంచిన విద్యుత్తు చార్జీలుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం పోలీసులతో జరిపించిన తుపాకీ కాల్పులో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి వీర మరణం పొందారని తెలిపారు. ఆనాటి నుండి ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ విద్యుత్ సంస్కరణలో మార్పులు పెరుగుతూనే వచ్చాయని, ప్రజల పై తీవ్రమైన ఆర్థిక భారాలు వేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. నేటి టిడిపి ప్రభుత్వం ఉచిత విద్యుత్తు, సబ్సిడీలు పూర్తిగా రద్దు చేసి ఎన్నికల బాండ్ల కొరకు అంబానీ, ఆదానీలకు స్మార్ట్ మీటర్ల రూపంలో యూనిట్ కి 60 పైసలు ఉన్న విద్యుత్ ఛార్జిని రూపాయికి పెంచుతూ ప్రజల సంపదను చౌకగా అందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గించే ప్రక్రియ ఉన్నప్పటికీ, ఆదాని షిర్డీ సాయి కార్పొరేట్ కంపెనీలకు మీటర్లు అప్పగించి విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయమని మండి పడ్డారు. టిడిపి, జనసేన, బిజెపి, వైసిపి ఒకగూటి పక్షులేనని అంబానీ ఆదానీల పై ఈగ వాలనవ్వకుండా కంటికి రెప్పలా కాపాడే కాపలాదారులుగా ఉన్నారని విమర్శించారు. నేటి విద్యాశాఖ మంత్రి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వీలు లేదని చెప్పారు, ఇప్పుడు మీటర్లు పెట్టడానికి అంగీకరించడం సిగ్గుచేటు అన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల నుండి దోచు కోవడానికి టిడిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, స్మార్ట్ మీటర్ల పై జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరిచేందుకు, మీటర్లు తిరస్కరించేందుకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, సీఐటీయూ మండల కార్యదర్శి గవర వెంకటరమణ, ప్రజానాట్యమండలి నాయుకులు వై. రామారావు, బి. క్రిష్ణ, యం. సత్యం, ఆర్. శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి.

-ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.
-సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి. కోటేశ్వర రావు డిమాండ్.




**పరవాడ, పెన్ సత్తా, ఆగస్టు 28:**
మండలం లోని లంకెలపాలెం జంక్షన్లో గురువారం ఆటో కార్మికులతో భారీ నిరసన కార్యక్రమం జరిగింది. లంకెలపాలెం జంక్షన్ లో జాతీయ రహదారి పై, అనంతరం పరవాడ తాసిల్దార్ కార్యాలయం జంక్షన్లో భారీ రాస్తారోకో నిర్వహించారు. పరవాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వర రావు మాట్లాడుతూ ఆటో కార్మికులు, నిరుద్యోగులుగా ఉంటూ ప్రభుత్వం ఉపాధి కల్పించక పోయినా, అనేకమంది వ్యవసాయం లాభసాటిగా లేకపోవడంతో, ప్రైవేట్ ఫైనాన్స్ దగ్గర అప్పులు చేసి, బ్యాంకుల దగ్గర లోన్ తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఫైనాన్సర్లకి కిస్తీ చెల్లిస్తూ పిల్లల చదివించుకుంటూ, కుటుంబాలను పోషించుకుంటున్నారు. రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లకు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే బేరాలు తగ్గుతాయి, దానితో ఉపాధికి దెబ్బతింటుంది. ఉచిత బస్సు ప్రయాణానికి ఆటో కార్మికులుగా మేము వ్యతిరేకం కాదు, ఎన్నికల్లో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25,000 ఇచ్చి ఆదుకోవాలి. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై విధించిన వాట్ వ్యాట్ తగ్గించాలి. 2019 లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలన్నారు. అన్ని రకాల పెంచిన ఫీజులు పెనాల్టీలు తగ్గించాలి, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలి, వాహన కొనుగోలుకి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలన్నారు. పట్టణ మండల కేంద్రాల్లో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలి. వాహన ఫిట్నెస్ ని ఏటిఎస్ ఆటోమేటిక్ ట్రాక్ ప్రైవేటు వ్యవస్థకు ఇవ్వడం రద్దు చేయాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యాయసహితే డ్రైవర్లకు భారీ పెనాల్టీలు జైలు శిక్షలు పిఎన్ఎస్ 106 (1)%ꠃ%2 సెక్షన్లు రద్దు చేయాలి. పార్లమెంట్లో ఎంపీలు దీనికోసం డిమాండ్ చేయాలన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఆటో యూనియన్ రమణ, నర్సింగరావు, గోపి, రవి, లంకెలపాలెం, పరవాడ, వాడ చీపురుపల్లి, గీతాంజలి నగర్, మండలంలో ఆటో స్టాండ్ లో ఉన్న ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రెడ్డి అనంత కుమారి.

-కార్యక్రమంలో పాల్గొన్న వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు



**విజయవాడ, పెన్ సత్తా, ఆగస్టు 28:**
బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో వెనకబడిన తరగతుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రెడ్డి అనంత కుమారి కి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే లు పితాని సత్యనారాయణ, బండారు సత్యానంద రావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు. గురువారం కార్పొరేషన్ ఛైర్మన్ గా అనంత కుమారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా విజయవాడ వారి కార్యాలయంలో వీరు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీరు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, వారికి అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో రెడ్డి అనంత కుమారి చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వెనకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అనంత కుమారి కృషి చేస్తారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖ చేరుకున్న నారా లోకేష్ కి స్వాగతం పలికిన నాయకులు

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 28:**
విశాఖపట్నం పర్యటనకు వచ్చిన విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు పెద్ద ఎత్తున స్వాగతం పలికిన ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు. గురువారం విశాఖ విమానాశ్రయంలో మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీ భరత్, హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, బండారు సత్యనారాయణ మూర్తి, విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మేయర్ పీలా శ్రీనివాస్, పీలా గోవింద సత్యనారాయణ లు కలిసి ఘన స్వాగతం పలికారు. లోకేష్ విమానాశ్రయంలో ప్రజలు, కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించిన మంత్రి. నేడు విశాఖ నగరంలో పర్యటించనున్న మంత్రి నారా లోకేష్ ఉ దయం వైజాగ్ కన్వెన్షన్ లో జరిగే ఐసీఏఐ నేషనల్ కాన్ఫరెన్స్ లో పాల్గొననున్నారు. అనంతరం చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో ఏఐ ల్యాబ్స్ ను ప్రారంభించనున్న మంత్రి లోకేష్.



# జిల్లాలో యూరియా కొరత ఉంది.!

-ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి స్పష్టం
- రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన.
- కలక్టరుకి వినతిపత్రం అందించిన నాయకులు



**పార్వతీపురం, పెన్ సత్తా, ఆగస్టు 28:**
జిల్లాలో యూరియా, ఎరువుల కొరత చాలా ఎక్కువ మోతాదులో ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణ మూర్తి స్పష్టం చేశారు. గురువారం పార్వతీపురం స్థానిక కలెక్టరేట్ వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాదు కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లా ఉన్నత అధికారులు ఒకే పాఠం బోధిస్తూ రైతులకు మోసం చేగూరుస్తున్నారని విమర్శించారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని, ప్రభుత్వం అందించే యూరియా సరిపోకపోవడంతో బయట ప్రైవేట్ మార్కెట్లలో అధిక ధరలకు కొనుగోలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ యూరియా కొరతను కప్పి పుచ్చేందుకు యూరియా, ఫాస్పేటుకు బదులు నానో యూరియా, ఫాస్పేట్, ఎరువులు, గుళికలు కొనుక్కోవాలని రైతుల పై ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఇది చాలా అన్యాయమని మండి పడ్డారు. దీని పై కలక్టర్ స్పందిస్తూ రైతులకు బలవంతంగా ఎరువులను అంటగట్టే వారి పై చర్యలు చేపడతామని, రైతుల ఇష్ట ప్రకారమే ఎరువులు కొనుగోలు చేపట్టాలని, మరికొన్ని రోజుల్లో మూడో దఫా ఎరువులు రానున్నాయని, ఆ సందర్భంలో రైతులందరుకు సరిపడా ఎరువులు సరఫరా చేపడతామని తెలిపారు. రైతుల జీవనాధారాల పై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి.లక్ష్మునాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు, ఆర్.రాము, రెడ్డి రమణ మూర్తి, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

పెన్ సత్తా RNI:APTEL/2023/87729 PEN SATTA Telugu Daily




# జిల్లాలో యూరియా కొరత ఉంది.!



- ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి స్పష్టం
- రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన.
- కలక్టరుకి వినతిపత్రం అందించిన నాయకులు

**పార్వతీపురం, పెన్ సత్తా, ఆగస్టు 28:** జిల్లాలో యూరియా, ఎరువుల కొరత చాలా ఎక్కువ మోతాదులో ఉందని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణ మూర్తి స్పష్టం చేశారు. గురువారం పార్వతీపురం స్థానిక కలెక్టరేట్ వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాదు కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లా ఉన్నత అధికారులు ఒకే పాఠం బోధిస్తూ రైతులకు మోసం చేగూరుస్తున్నారని విమర్శించారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని, ప్రభుత్వం అందించే యూరియా సరిపోకపోవడంతో బయట ప్రైవేట్ మార్కెట్లలో అధిక ధరలకు కొనుగోలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ యూరియా కొరతను కప్పి పుచ్చేందుకు యూరియా, ఫాస్పెటుకు బదులు నానో యూరియా, ఫాస్పెట్, ఎరువులు, గుళికలు కొనుక్కోవాలని రైతుల పై ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఇది చాలా అన్యాయమని మండి పడ్డారు. దీని పై కలక్టర్ స్పందిస్తూ రైతులకు బలవంతంగా ఎరువులను అంటగట్టే వారి పై చర్యలు చేపడతామని, రైతుల ఇష్ట ప్రకారమే ఎరువులు కొనుగోలు చేపట్టాలని, మరికొన్ని రోజుల్లో మూడో దఫా ఎరువులు రానున్నాయని, ఆ సందర్భంలో రైతులందరుకు సరిపడా ఎరువులు సరఫరా చేపడతామని తెలిపారు. రైతుల జీవనాధారాల పై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి.లక్ష్మునాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు, ఆర్.రాము, రెడ్డి రమణ మూర్తి, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# నెమ్మదిగా ఉక్రెయిన్ లోని నగరాలు, గ్రామాల్లో ప్రవేశిస్తున్న రష్యా




అంతర్జాతీయ వార్త: రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య 2022, ఫిబ్రవరి 24 న ప్రారంభ మైన యుద్ధం 42 నెలలు దాటినా ఆగడం లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యుద్ధాన్ని ఆపేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రష్యా దాడులు నిరంతరం కొనసాగుతున్నాయి. దీంతో ఉక్రెయిన్ కు ప్రతిరోజు భారీ నష్టం జరుగుతోంది. అయితే రష్యా సైనికులు కూడా ఈ యుద్ధంలో ప్రాణాలు కోల్పోతున్నారు. రష్యా సైన్యం నెమ్మదిగా ఉక్రెయిన్ లోని నగరాలు, గ్రామాల్లో ప్రవేశిస్తోంది. డ్నిప్రోపెట్రోవ్స్క్ లోకి రష్యా సైన్యం ఉక్రెయిన్ సైన్యం ప్రతినిధి ఒకరు రష్యా సైన్యం డ్నిప్రోపెట్రోవ్స్క్ నగరంలోకి ప్రవేశించిందని అంగీకరించారు. రష్యా సైన్యం ఈ నగరం లోకి ప్రవేశించినట్లు ఉక్రెయిన్ ధ్రువీకరించడం ఇదే మొదటిసారి. డ్నిప్రోపెట్రోవ్స్క్ ఉక్రెయిన్‌లో నాలుగో అతిపెద్ద నగరం, ఇది ఒక ప్రధాన కేంద్ర పరిపాలనా ప్రాంతం కూడా. ఇంతకు ముందు డ్నిప్రోపెట్రోవ్స్క్ ఈ యుద్ధానికి దూరంగా ఉంది. కానీ ఇప్పుడు ఈ నగరం లోక కూడా రష్యా సైన్యం చొరబడింది. ఇది ఉక్రెయిన్ దేశానికి తీవ్ర ఆందోళన కలిగించే విషయం. రష్యా సైన్యం ఉక్రెయిన్‌లో ముందుకు సాగుతున్న తీరును బట్టి ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది. రష్యా నెమ్మదిగా ఉక్రెయిన్ లోని కీలక నగరాలు, గ్రామాల్లోకి చొరబడి ఉక్రెయిన్‌ను బలహీనపరచాలని యోచిస్తోంది. రష్యా సైన్యం ఉక్రెయిన్ లోని డ్నిప్రోపెట్రోవ్స్క్ నగరంలోకి ప్రవేశించిడం ట్రంప్ విదేశాంగ విధానంలో మరో వైఫల్యం. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న ఈ యుద్ధాన్ని ఆపడానికి తాను ప్రయత్నిస్తున్నానని డొనాల్డ్ ట్రంప్ నిరంతరం వాదిస్తున్నారు. ఇందు కోసం ట్రంప్ చర్చలు, సమావేశాలు, బెదిరింపులు, సుంకాలు, ఆంక్షలను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ విదేశాంగ విధానం మరోసారి విఫలమైందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణగా నిలుస్తుంది.

# ఎన్నికల హామీలను అమలు చేస్తూ ముందుకు కూటమి ప్రభుత్వం

-ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోంది ఎంపీ శ్రీ భరత్.




**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 28:** విశాఖ నార్త్ నియోజకవర్గం లోని సాగరమాల కన్వెన్షన్‌లో గురువారం జరిగిన స్త్రీ శక్తి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎంపీ మూతుకుమిల్లి శ్రీ భరత్ ఆధ్వర్యం వహించగా, నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ మహిళల శక్తి సమాజ నిర్మాణానికి మార్గదర్శక శక్తి, వారి శక్తి ప్రేరణ తోనే కుటుంబం, సమాజం ముందుకు సాగుతాయి అన్నారు. మహిళల కోసం ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు పథకం లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టు కుంటోందన్నారు. విశాఖ అభివృద్ధి పట్ల కూడా మేము కట్టుబడి ఉన్నాము అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ మహిళలు సమాజానికి వెన్నెముకని, వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో సూపర్ సిక్స్ హామీలను సాకారం చేస్తూ ప్రజల అంచనాలను అందుకుంటున్నారన్నారు. ముఖ్యంగా ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు నిజమైన వరం, దీని వల్ల కుటుంబాలకు గణనీయమైన ఆదా లభిస్తోంది. భవిష్యత్తులో మహిళల ఆత్మవిశ్వాసం పెంచే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ తో నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

-వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్టు 28:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టు కొని అధికారం లోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటోఫికేషన్ ఇచ్చారని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మెగా డీఎస్సీ పై తొలి సంతకం పెట్టటమే కాకుండా మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి, వారాల వ్యవధిలో ఫలితాలు ప్రకటించడం చారిత్రకం ఘట్టమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ పరీక్ష ద్వారా ఒకేసారి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసారని, తద్వారా రాష్ట్ర చరిత్ర లోనే అతిపెద్ద రిక్రూట్‌మెంట్ చేపట్టారని తెలిపారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి ఇదొక మైలురాయి అని తెలిపారు. ఇది కేవలం ఉద్యోగాల భర్తీ మాత్రమే కాదని, వేలాది కుటుంబాల భవిష్యత్తు నిర్మాణమని అని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మాట తప్పింది అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం దిగి పోయే ముందు మోసపూరిత డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులని మోసం చేసిందని తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి చంద్రబాబు రికార్డు స్థాయిలో ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించారు అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థను నాశనం చేస్తే, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్ని లోపాలను సరిదిద్దుతున్నారు అని చెప్పారు. ఉపాధ్యాయులను బ్రాందీ షాపులు వద్ద నిలబెట్టిన చరిత్ర జగన్ మోహన రెడ్డి ది అని వ్యంగ్యంగా అన్నారు. నాడు నేడు అని చెప్పుతూ వైసిపి హయాంలో పాఠశాలలను చిందరవందర చేస్తే, వాటిని గాడిలో పెట్టె ప్రయత్నం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్నారని తెలిపారు. తల్లికి వందనం పై విష ప్రచారం చేసారని, కానీ మేము ప్రతి పిల్లాడికి తల్లికి వందనం అమలు చేయటం జరిగిందని తెలిపారు. తల్లికి వందనం పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను రూ.325 కోట్లు నిధులు విడుదల చేశారని తెలిపారు. విశాఖను కూడా అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కూటమి అధికారం లోకి రాగానే విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్రవాసుల చిరకాల వాంఛ రైల్వే జోన్ ఏర్పాటు పనులు ప్రారంభించిందని తెలిపారు. కూటమి అధికారం లోకి రాగానే లూలు మాల్ ను విశాఖకు తీసుకురావడం జరిగిందని, విశాఖ కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభమైదని, విశాఖలో ఐటీ కార్యకలాపాలను విస్తరించాలనే ఉద్దేశ్యంతో కాగ్నిజెంట్ సంస్థ ముందు కొచ్చిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో మెట్రో ప్రాజెక్ట్ ను గాలికి వదిలేస్తే, కూటమి అధికారం లోకి రాగానే మెట్రో ప్రాజెక్ట్ పై కూడా ప్రణాళికలు రూపొందించిదని, అతి త్వరలోనే మెట్రో పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

# ట్రంప్ చైనా ను వదిలేసి భారత్ ను టార్గెట్ చేస్తారా ?

-స్వదేశంలో ట్రంప్ కు నిరసనల షాకులు..!



అమెరికా : రష్యా చమురు కొంటూ ఉక్రెయిన్ తో యుద్ధంలో ఆ దేశానికి సాయం చేస్తున్నారన్న కారణం చూపుతూ భారత్ పై 50 శాతం సుంకాలు విధించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి పై అమెరికాలో నిరసనలు వెల్లు వెత్తాయి. ట్రంప్ తీరు పై స్వదేశంలో ప్రత్యర్థి పార్టీ డెమోక్రాట్లతో పాటు ఆర్థిక వేత్తలు, చివరికి ఆయన మాజీ సలహాదారులు సైతం విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ముఖ్యంగా ఉక్రెయిన్ పేరు చెప్పి భారత్ పై సుంకాలు విధించడం ఏంటనే చర్చను వారు తెరపైకి తెస్తున్నారు. రష్యా చమురును ఎక్కువగా కొనుగోలు చేసే దేశాలలో ఒకటైన చైనాను వదిలేసి, భారత్ ను ట్రంప్ టార్గెట్ చేయడం పై స్వదేశంలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారత దేశాన్ని అన్యాయంగా 50 శాతం సుంకాలతో ఒంటరిని చేసే ప్రయత్నం చేయడం పై యూఎస్ హౌస్ ఫారిన్ అఫైర్స్ కమిటీ లోని డెమొక్రాట్లు విమర్శలకు దిగారు. చైనా పై లేదా ఎక్కువ మొత్తంలో రష్యన్ చమురును కొనుగోలు చేసే ఇతరుల పై ఆంక్షలు విధించే బదులు, ట్రంప్ భారతదేశాన్ని సుంకాలతో ఒంటరిని చేస్తున్నారని ప్యానెల్ డెమొక్రాట్లు ఎక్స్ లో ట్వీట్ చేశారు. అమెరికన్లను దెబ్బతీస్తున్నారని, ఈ ప్రక్రియలో అమెరికా-భారతదేశ సంబంధాన్ని కూడా దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం విషయంలో భారత్ పై ఒత్తిడి తెస్తున్నట్లు చెప్పుకునే కారణాన్నే సుంకాల నిర్ణయం బలహీనపరుస్తుందని చట్టసభ సభ్యులు ఆరోపించారు. ఇదంతా చూస్తుంటే ఉక్రెయిన్ గురించి కాదనిపిస్తోందన్నారు. తద్వారా ట్రంప్ ఉద్దేశ పూర్వకంగానే వాణిజ్య అంశాల్లో భారత్ ను కట్టడి చేసి లబ్ది పొందేందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ విషయంలో ట్రంప్ మద్దతు దారులు మాత్రం భారత్ పై ఎదురుదాడి కొనసాగిస్తున్నారు, అందులో భాగంగా వైట్ హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మోదీ

# తిరుమలలో అడవులు, మానవ, వన్య ప్రాణుల సంఘర్షణ నివారణ చర్యల పై సమీక్ష



**తిరుపతి, పెన్ సత్తా, ఆగస్టు 28:** తిరుమలలో అటవీ వృక్ష సంపద పెరుగుదల, మానవులు%-%వన్య ప్రాణుల సంఘర్షణ నివారణ చర్యల పై అటవీ శాఖ అధికారులతో టీటీడీ ఈవో జె. శ్యామల రావు గురువారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనం లోని ఈవో ఛాంబర్ లో జరిగిన ఈ సమావేశంలో జేఈఓ వీరబ్రహ్మం పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీ డీఎఫ్ఓ ఫణికుమార్ నాయుడు గత ఏడాది తిరుమలలో చేపట్టిన వృక్షారోహణ కార్యక్రమాలు, దశలవారీగా అకేసియా, ఆరికులిఫార్మిస్ వృక్షాల స్థానంలో స్థానిక వృక్షజాతుల పెంపకం, ఔషధ వనాల అభివృద్ధి, సుస్థిర అటవీ పునరుద్ధరణ చర్యలు వంటి అంశాల పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ఏడాదిలో లక్ష్యంగా పెట్టుకున్న 20 వేల మొక్కల్లో భాగంగా ఇప్పటి వరకు తాండ్ర, రావి, ఉసిరి, వెలగ, జువ్వి, మర్రి, నేరేడు, అత్తి, ఎర్రచందనం వంటి స్థానిక జాతుల 7,000 మొక్కలు నాటినట్టు వివరించారు. అదనంగా, వాటర్ షెడ్, మట్టి స్థిరీకరణ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. వన్యప్రాణుల నిర్వహణలో భాగంగా, అలిపిరి%-%తిరుమల మార్గాల రెండు వైపులా 60 కెమెరా ట్రాపులు, 31 సౌర శక్తితో నడిచే యాక్టివ్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో వన్యప్రాణుల కదలికలను పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. ఈవో శ్యామల రావు అటవీ శాఖ అధికారులు మరింత ఆధునిక నిఘా కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు తిరుమలకు సమగ్ర పర్యావరణ సుస్థిరత ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1:1 బోనస్ షేరు



ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం 1.31 శాతం తగ్గి రూ.16,258 కోట్లుగా నమోదైంది. రూ.5 ప్రత్యేక డివిడెండ్‌ను ప్రకటించిన బ్యాంక్‌ముంబై, ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ కన్సాలిడేటెడ్ నికర లాభం 1.31 శాతం తగ్గి రూ.16,258 కోట్లుగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో బ్యాంక్ రూ.16,475 కోట్ల లాభాన్ని గడించింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.83,701 కోట్ల నుంచి రూ.99,200 కోట్లకు ఎగబాకింది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి రూ.14,442 కోట్ల నిధులను వెచ్చించడంతో లాభాల్లో గండిపడిందని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 1.33 శాతం నుంచి 1.4 శాతానికి పెరిగాయి. మరోవైపు, వాటాదారులకు బ్యాంక్ శుభవార్తను అందించింది. 1:1 బోనస్ షేరును ప్రకటించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా శనివారం సమావేశమైన బ్యాంక్ బోర్డు ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతోపాటు రూ.5 ప్రత్యేక డివిడెండ్ చెల్లింపులు జరపనున్నట్లు వెల్లడించింది.

## బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే గరిష్ఠ ధర రూ.49 లక్షలు



దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి బీఎండబ్ల్యూ తీసుకొచ్చింది. చెన్నై ప్లాంట్లో తయారైన బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద ముందస్తు బుకింగ్ చేసుకోవాల్సి వుంటుందని సూచించింది. దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి బీఎండబ్ల్యూ తీసుకొచ్చింది. చెన్నై ప్లాంట్లో తయారైన బీఎండబ్ల్యూ 2 సిరీస్ గ్రాన్ కూపే దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద ముందస్తు బుకింగ్ చేసుకోవాల్సి వుంటుందని సూచించింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారు ధర రూ.46.90 లక్షల నుంచి రూ.48.90 లక్షల లోపు లభించనున్నది. ఈ ధరలు న్యూఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ కారుపై మూడేండ్లు లేదా 40 వేల కిలోమీటర్ల వరకు మెయింటెనెన్స్ వర్క్ ప్యాకేజీని అందిస్తున్నది.

## 48 గంటల్లో 2 లక్షల ఆర్డర్లు




ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ సామ్‌సంగ్ ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఫోల్డబుల్ ఫోన్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. సామ్‌సంగ్ ఫోల్డబుల్ ఫోన్‌కు డిమాండ్ ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ సామ్‌సంగ్ ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఫోల్డబుల్ ఫోన్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. కేవలం 48 గంటల్లోనే 2.1 లక్షలకు పైగా బుకింగ్‌లు వచ్చాయని పేర్కొంది. గెలాక్సీ జెడ్ ఫోల్డ్7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7 ఎఫ్ఈ స్మార్ట్‌ఫోను ఏడో జనరేషన్‌గా విడుదల చేసింది. ఈ స్మార్ట్‌ఫోన్లు రూ. 89 వేలు మొదలుకొని రూ.2.11 లక్షల లోపు లభించనున్నాయి. వీటిలో జెడ్ ఫోల్డ్ 7 ప్రారంభ ధర రూ.1.75 లక్షలు కాగా, గరిష్ఠంగా రూ.2.11 లక్షలుగా నిర్ణయించింది. అలాగే గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7 మాడల్ రూ.1.10 లక్షల నుంచి రూ.1.22 లక్షల లోపు లభించనున్నాయి. ఈ సందర్భంగా సామ్‌సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్, సీఈవో జేబీ పార్క్ మాట్లాడుతూ..దేశీయంగా తయారైన ఈ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు

## జియో నుంచి సరికొత్త స్టార్టర్ ప్యాక్ ..




అపరిమిత 5%ఎయిర్‌ఫైబర్ ట్రయల్ ఆఫర్ కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించేందుకు రిలయన్స్ జియో స్టార్టర్ ప్యాక్‌ను ప్రారంభించింది. కేవలం ?349 తో కస్టమర్లు జియో స్టార్టర్ ప్యాక్‌ను పొందవచ్చు.యో నుంచి సరికొత్త స్టార్టర్ ప్యాక్ .. అపరిమిత 5%ఎయిర్‌ఫైబర్ ట్రయల్ ఆఫర్ కొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసే వినియోగదారులకు సరికొత్త డిజిటల్ అనుభవాన్ని అందించేందుకు రిలయన్స్ జియో స్టార్టర్ ప్యాక్‌ను ప్రారంభించింది. కేవలం ?349 తో కస్టమర్లు జియో స్టార్టర్ ప్యాక్‌ను పొందవచ్చు. కొత్త మొబైల్ పరికరాన్ని కొనుగోలు చేసే కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఈ ప్యాక్ డిజిటల్ యుటిలిటీ, అనుభవాన్ని పెంచే లక్ష్యంతో శక్తివంతమైన ప్రయోజనాలను అందిస్తుంది.

## సౌత్ ఇండియాలో ఆషాఢం సేల్స్

SOUTH INDIA
shopping mall

కొనుగోలుదారులను ఆకట్టుకోవడంలో ఎప్పుడూ ఆర్ఎస్ బ్రదర్స్ ముందుంటుంది. ఆషాఢ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకటించిన 'సూపర్ ఆషాఢం కేజీ సేల్' క్యాప్షన్‌తో ప్రకటించిన ప్రత్యేక ఆఫర్లకు కస్టమర్ల నుంచి భారీ స్పందన లభిస్తున్నది. అన్ని రకాల వస్త్రాలపై 70 శాతం వరకు తగ్గింపు ధరతో అందిస్తున్నది. కొనుగోలుదారులను ఆకట్టుకోవడంలో ఎప్పుడూ ఆర్ఎస్ బ్రదర్స్ ముందుంటుంది. ఆషాఢ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకటించిన 'సూపర్ ఆషాఢం కేజీ సేల్' క్యాప్షన్‌తో ప్రకటించిన ప్రత్యేక ఆఫర్లకు కస్టమర్ల నుంచి భారీ స్పందన లభిస్తున్నది. అన్ని రకాల వస్త్రాలపై 70 శాతం వరకు తగ్గింపు ధరతో అందిస్తున్నది

# బ్యాటరీ తయారీకి అదే సమస్య

**దేశంలో సెల్ ఉత్పత్తికి లిథియం కొరత**

**భారత్‌కు చైనాయే ఏకైక వనరుగా ఉండటంతో పెట్టుబడులకు దెబ్బ**

**మారుతీ సుజుకీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ వ్యాఖ్యలు**

**ఇక జపాన్ సహా 100 దేశాలకు ఈ-విటారా ఎగుమతులు**





భారత్‌లో పెద్ద ఎత్తున బ్యాటరీ సెల్స్ తయారీకి పెట్టుబడులు పెట్టేందుకు మదుపరులు ముందుకు రాకపోవడం వెనుకున్న కారణాల్లో లిథియం కోసం చైనాపైనే ఆధారపడాల్సి వస్తుండటం ఒకటని మారుతీ సుజుకీ ఇండియా చైర్మన్ ఆర్‌సీ భార్గవ అన్నారు. భారత్‌లో పెద్ద ఎత్తున బ్యాటరీ సెల్స్ తయారీకి పెట్టుబడులు పెట్టేందుకు మదుపరులు ముందుకు రాకపోవడం వెనుకున్న కారణాల్లో లిథియం కోసం చైనాపైనే ఆధారపడాల్సి వస్తుండటం ఒకటని మారుతీ సుజుకీ ఇండియా చైర్మన్ ఆర్‌సీ భార్గవ అన్నారు. మంగళవారం మారుతీ సుజుకీ తొలి విద్యుత్తు ఆధారిత వాహనం (ఈవీ) ఈ-విటారా ఎగుమతుల్ని 100 దేశాలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా భార్గవ మాట్లాడుతూ.. లిథియం కొరత దేశంలో బ్యాటరీ ఇండస్ట్రీని తీవ్రంగా దెబ్బతీస్తున్నదని, చైనాయే మనకు ఏకైక వనరుగా ఉండటం వల్లే ఇదంతా అని అభిప్రాయపడ్డారు.బ్యాటరీ సెల్స్ ఉత్పత్తి విస్తరణగుజరాత్‌లోని హన్సల్‌పూర్‌లోగల మారుతీ సుజుకీ వాహన తయారీ కేంద్రంలో భారీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ కోసం లిథియం-ఐయాన్ బ్యాటరీ సెల్స్ ఉత్పత్తిని ప్రారంభించారు. 2021లోనే ఇక్కడ చిన్నతరహా హైబ్రిడ్ వెహికిల్స్ కోసం బ్యాటరీల తయారీని మారుతీ సుజుకీ అనుబంధ సంస్థ టీడీఎస్ లిథియం-ఐయాన్ బ్యాటరీ గుజరాత్ ప్రైవేట్ లిమిటెడ్ (టీడీఎస్‌జీ) మొదలు పెట్టిన విషయం తెలిసిందే. కాగా, దేశీయంగా ఎలక్ట్రోడ్ స్థాయి లిథియం-ఐయాన్ బ్యాటరీ సెల్స్ స్థానికతను సాధించిన తొలి సంస్థగా టీడీఎస్‌జీ నిలిచింది.రూ.70 వేల కోట్ల పెట్టుబడులువచ్చే 5-6 ఏండ్లలో భారత్‌లో రూ.70,000 కోట్ల పెట్టుబడుల్ని పెట్టనున్నట్టు జపాన్ ఆటో రంగ దిగ్గజ సంస్థ సుజుకీ మోటర్ కార్పొరేషన్ ప్రకటించింది. దేశీయం కంపెనీ కార్యకలాపాల విస్తరణపై దృష్టి పెట్టినట్టు కంపెనీ డైరెక్టర్, అధ్యక్షుడు తొషిహిరో సుజుకీ తెలిపారు. ఇదిలావుంటే ఈ-విటారా విదేశీ ఎగుమతులను ప్రధాని మోదీ ప్రారంభించారు

# ఏఐ ఫీచర్స్‌తో సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్36..

మధ్యాహ్నం 12 గంటలకు విడుదల కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ దిగ్గజం సామ్‌సంగ్ మరో కొత్త మొబైల్ ఫోన్‌ను భారత మార్కెట్లోకి తీసుకువస్తున్నది. ఎఫ్ సిరీస్‌లో అత్యాధునిక ఏఐ ఫీచర్లతో స్మార్ట్ ఫోన్‌ను శనివారం మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనుంది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ దిగ్గజం సామ్‌సంగ్ మరో కొత్త మొబైల్ ఫోన్‌ను భారత మార్కెట్లోకి తీసుకువస్తున్నది. ఎఫ్ సిరీస్‌లో అత్యాధునిక ఏఐ ఫీచర్లతో స్మార్ట్ ఫోన్‌ను శనివారం మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనుంది. 2023లో అందుబాటులోకి తీసుకొచ్చిన గెలాక్సీ ఎఫ్34 5జీకి కొనసాగింపుగా గెలాక్సీ ఎఫ్36 5జీ ఫోన్‌ను లాంచ్ చేస్తున్నది.గెలాక్సీ ఎఫ్34 మోడల్‌ను రూ.18,999లకు విడుదల చేసిన నేపథ్యంలో ఈ సరికొత్త ఎఫ్36 కూడా రూ.20,000 లోపే ఉండనుంది. దీంతో ప్రీమియం డిజైన్‌తో వస్తున్న ఈ మోడల్ చౌకైన 5% ఫోన్‌లలో ఒకటిగా మారనుంది. ఈ ఫోన్ 4o128జీబీ, 6% స్టోరేజ్ ఆప్షన్లతో రెండు వేరియంట్లలో వస్తున్నది. ఎలక్ట్రిక్ బ్లాక్, మిస్టిక్ గ్రీన్, క్రిమ్సన్ రెడ్ అనే మూడు రంగుల్లో ఉండనుంది. శాంసంగ్ అధికారిక వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉండనుంది. లాంచ్ ఆఫర్లలో బ్యాంక్ డిస్కౌంట్లు, నో-కాస్ట్ ఈఎంఐ, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు కూడా ఉన్నాయి.


**ఫీచర్స్..**

సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్36 5%లో 6.46 అంగుళాల ి స్ప్లే ఉంది. ఇందులో120% రిఫ్రెష్ రేట్ ఉండటంతో వినియోగదారులు మృదువైన స్క్రోలింగ్, గొప్ప వీక్షణ అనుభవాన్ని పొందవచ్చు. ఈ ఫోన్‌లో సామ్‌సంగ్ ఇన్-హౌస్ ఎక్సినోస్ 1330 ప్రాసెసర్ ఉంది. ఇది శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. అదేవిధంగా మల్టీ టాస్కింగ్‌ను సులభతరం చేస్తుంది.ఎల్ఈడీ ఫ్లాష్‌తో 50ఎంపీ ప్రైమరీ, 8ఎంపీ అల్ట్రా, 2ఎంపీ మాక్రో కెమెరాలతో ఇందులో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. ముందు భాగంలో 13ఎంపీ కెమెరా ఇచ్చారు.



113 ఓఎస్ సపోర్ట్‌తో పనిచేస్తుంది. 6000% భారీ బ్యాటరీని కలిగి ఉంది.

# బంగారంపై లోన్ తీసుకోవాలనుకుంటున్నారా..



అయితే ఇవి తప్పక తెలుసుకోండి. ఎ బంగారాన్ని తాకట్టు పెట్టి రుణంతీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. మన దేశంలో బంగారు ఆభరణాలకు ఎంతో క్రేజ్ ఉంది. అందుకే ధర ఎక్కువైనా బంగారం కొనుగోళ్లు భారీగా సాగుతున్నాయి. అయితే బంగారం ఆభరణాలుగా మాత్రమే కాకుండా డబ్బు అత్యవసరమైనప్పుడు తాకట్టుకు కూడా ఉపయోగపడుతుంది. అయితే బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**బంగారంపై ఎంతవరకు రుణం పొందవచ్చు..?**

బంగారం విలువ ఆధారంగా దానిపై రుణం ఇస్తారు. దాన్నే లోన్ టు వాల్యూ నిష్పత్తి అంటారు. అంటే బంగారం మొత్తం విలువలో ఎంత శాతం రుణంగా ఇస్తారో అదే లోన్ టూ వాల్యూ అన్నమాట. ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఈ %ూు౦% నిష్పత్తి గరిష్టంగా 75 శాతం వరకు ఉండవచ్చు. అంటే మీ బంగారం విలువ రూ.లక్ష అయితే, మీరు గరిష్టంగా రూ.75 వేల వరకు రుణం పొందవచ్చు. బంగారం విలువను దాని స్వచ్ఛత, బరువు ఆధారంగా నిర్ణయిస్తారు. సాధారణంగా బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు గత 30 రోజుల్లో ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన సగటు రేటు ఆధారంగా బంగారం ధరను నిర్ణయిస్తాయి.

**రుణ చెల్లింపు నిబంధనలు**

బంగారంపై రుణం తీసుకునే ముందు, వడ్డీ రేటు, రుణ కాలపరిమితి, చెల్లింపు నిబంధనలు, ప్రాసెసింగ్ ఫీజులు తదితర వివరాలను పూర్తిగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఏదైనా ఆకర్షణీయమైన ఆఫర్‌కు ఆకర్షితులయ్యే ముందు, దానిలోని ప్రతి లైన్‌ను జాగ్రత్తగా చదవాలి. కొన్నిసార్లు కొన్ని పథకాలు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి, కానీ వాటికి హైడింగ్ చార్జెస్ ఉంటాయి. కొన్నిసార్లు వడ్డీ పెరుగుతుంది. ఒక రోజు ఆలస్యమైతే భారీ జరిమానాలు ఉంటాయి. కాబట్టి ఎప్పుడైనా విశ్వసనీయ రుణదాత నుంచి రుణం తీసుకోవాలి. తక్కువ వడ్డీ రేట్లకు ఆకర్షితులై మోసపోవద్దు. చౌకగా కనిపించేది ఎల్లప్పుడూ చౌకగా ఉండదు.


**రుణం తీసుకున్న తర్వాత ధర మారితే..**

బంగారం ధరలు నిత్యం హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. ధరల్లో కొద్దిగా తేడా ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ ధరల్లో భారీగా మార్పు జరిగితే మాత్రం మీరు తీసుకున్న లోన్‌పై ప్రభావం పడుతుంది. బంగారం ధర అధికంగా పెరిగితే మీరు అదే బంగారంపై మరి కొంత అదనంగా రుణం తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ బంగారం ధర అధికంగా తగ్గితే మీరు తీసుకున్న లోన్ మొత్తంలో అసలు కొంత చెల్లించాల్సి వస్తుంది.

# వెండి ధగధగలు.. ఒకే రోజు కిలోకు రూ.5వేలు పెరిగిన ధర..!




బంగారం స్వల్పంగా.. పెరగ్గా వెండి మాత్రం భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. అమెరికా సుంకాల అనిశ్చితి మధ్య డాలర్ బలహీనపడింది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లోహాలపై ఆసక్తి చూపడంతో డిమాండ్ పెరిగింది. బంగారం, వెండి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. బంగారం స్వల్పంగా.. పెరగ్గా వెండి మాత్రం భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరింది. అమెరికా సుంకాల అనిశ్చితి మధ్య డాలర్ బలహీనపడింది. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లోహాలపై ఆసక్తి చూపడంతో డిమాండ్ పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం వెండి ధర రూ.5వేలు పెరిగి కిలోకు రూ.1.15లక్షలకు చేరుకుంది. శనివారం కిలోకు రూ.4500 పెరిగిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.200 పెరిగి తులానికి రూ.99,570కి చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి రూ.200 పెరగడంతో రూ.99వేల మార్క్‌ను అందుకుంది. ఇల్ ఇండియా సరాఫా అసోసియేసన్ ధ్రువీకరించింది. కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో వెండి ఫ్యూచర్స్ రూ.2,135 పెరిగి కిలోకు రూ.1,15,136 రికార్డు స్థాయికి చేరుకున్నాయి.ఇంతలో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌ఆగస్టులో అత్యధికంగా ట్రేడ్ అయ్యే బంగారం కాంట్రాక్ట్ డెలివరీ ధర 10 గ్రాములకు రూ.518 పెరిగి రూ.98,336కి చేరింది. వెండి 14 సంవత్సరాల గరిష్ఠ స్థాయికి చేరుకుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో వెండి దాదాపు 14 సంవత్సరాలలో అత్యధిక స్థాయికి చేరుకుంది. బంగారం ప్రత్యామ్నాయంపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతుండడంతో వల్లే భారీగా పెరుగుదలకు కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచ సుంకాల ఉద్రిక్తతలు మళ్లీ మొదలవడంతో బంగారం ధరలు సానుకూల ధోరణిని చూస్తున్నాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్, పరిశోధన విశ్లేషకుడు జతిన్ త్రివేది పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్, కెనడా, మెక్సికో వంటి వాణిజ్య భాగస్వాములపై అమెరికా అదనపు సుంకాలు విధించడం, డాలర్ ఇండెక్స్‌లో బలహీనపడడం కారణంగా బంగారంపై పెట్టుబడులు పెరిగాయి.అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి స్పాట్ 1.71శాతం పెరిగి ఔన్స్‌కు 39.02 డాల్లకు చేరుకుంది. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ స్వల్పంగా పెరిగి ఔన్స్‌కు 3,371.14 డాలర్లకు చేరుకుంది. జేఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌లోని ఈబీజీ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ మెర్ మాట్లాడుతూ బంగారం మళ్లీ ఊపందుకుందని.. త్వరలోనే ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకోబోతున్నాయని అన్నారు. పెరుగుతున్న టారిఫ్ అనిశ్చితి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఈటీఎఫ్ పెట్టుబడిదారులు, కేంద్ర బ్యాంకుల నుంచి పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో బంగారానికి కలిసి వస్తుందన్నారు. ఈ వారంలో యూఎస్ మార్కెట్‌లో పాల్గొనే వారంతా యూఎస్, యూకే సహా యూరప్ ప్రాంతంతో సహా ప్రధాన ఆర్థిక వ్యవస్థలకు చెందిన ద్రవ్యోల్బణం డేటా, రిటైల్ అమ్మకాలు, వినియోగదారులు మనోభావాలను నిశితంగా పరిశీలించనున్నారని.. ఇది బులియన్ ధరలకు దిశా నిర్దేశం చేస్తుందని వివరించారు




## ఓజీతో లెక్కలు సరిచేయనున్న పవన్



ఒకప్పుడు వసూళ్ల పరంగా రికార్డులు నెలకొల్పుతూ.. ఇండస్ట్రీ హిట్లు కొడుతూ టాలీవుడ్ టాప్ స్టార్లలో ఒకడిగా ఉండేవాడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఖుషి, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది లాంటి చిత్రాలు సాధించిన వసూళ్లు చూసి ఆయా సందర్భాల్లో అందరూ ఆశ్చర్యపోయారు. బాహుబలి కంటే ముందు ఇండస్ట్రీ రికార్డ్ పవన్ పేరిటే ఉంది. ఐతే రాజకీయాల్లో బిజీ అయ్యాక పవన్‌కు సినిమాల మీద ఫోకస్ తగ్గిపోయింది. సరైన కాంబినేషన్లు కుదరలేదు. ఎక్కువగా రీమేక్‌లు చేశాడు. దీంతో ఆయన సినిమాల బిజినెస్, వసూళ్ల స్థాయి పడిపోయింది. అదే సమయంలో వేరే స్టార్లు ముందుకు దూసుకెళ్లిపోయారు. వంద కోట్ల షేర్ అన్నది చాలామందికి కేక్ వాక్ అయిపోయింది. కానీ పవన్ మాత్రం ఇంకా ఆ ఘనతను అందుకోలేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత దశాబ్ద కాలంలో ఆయన చేసిన స్ట్రెయిట్ మూవీస్ అజ్ఞాతవాసి, హరిహర వీరమల్లు డిజాస్టర్లు కాగా.. రీమేక్ మూవీస్ ఒక స్థాయికి మించి ఆడలేకపోయాయి. దీంతో వంద కోట్ల షేర్ అన్నది పవన్‌కు ఇప్పటికీ కలగానే ఉంది. కానీ ఈ కలెక్షన్ల రికార్డులు ఎప్పుడూ ఆయన దృష్టిలో ఉండలేదు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీని నడపడానికి మాత్రమే సినిమాలు చేస్తున్నానని ఆయన చెప్పిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఐతే పవన్ కొత్త సినిమా 'ఓజీ'కి ఉన్న అనూహ్యమైన హైప్ దృష్ట్యా వంద కోట్ల షేర్ అన్నది లాంఛనమే అనడంలో సందేహం లేదు. టాక్ ఎలా ఉన్నా ఈ సినిమా వంద కోట్ల షేర్ సాధించడానికి అడ్డంకులేమీ లేనట్లే. ఐతే పవన్ ఆ ఘనతను సాధిస్తే సరిపోదు. దానికి రెట్టింపు వసూళ్లు రాబడితేనే 'ఓజీ'ని సక్సెస్ ఫుల్ సినిమాగా నిలబెట్టగలడు. ఎందుకంటే ఈ సినిమాకు బిజినెస్ ఆ రేంజిలో జరిగింది. ఓజీ నైజాం హక్కులు మాత్రమే రూ.60 కోట్లు పలకడం విశేషం. ఆంధ్రా రైట్స్ రూ.75 కోట్లు, రాయలసీమయ హక్కులు రూ.25 కోట్ల దాకా పలికినట్లు సమాచారం. ఓవర్సీస్ రైట్స్ అన్నీ కలిపితే మొత్తం బిజినెస్ లెక్క రూ.200 కోట్లకు చేరుతోంది. అంటే ఆ మేరకు 'ఓజీ' షేర్ రాబట్టాల్సి ఉంది.

# రవితేజ ఫ్యాన్స్‌కి బ్యాడ్ న్యూస్.. 'మాస్ జాతర' వాయిదా!

రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' విడుదల వాయిదా పడుతున్నట్లు గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో వచ్చిన పుకార్లే నిజమయ్యాయి. ఈ సినిమా రిలీజ్‌ను వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వాస్తవానికి ఈ చిత్రం ఆగస్ట్ 27న విడుదల కావాల్సింది. కానీ ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు మరియు కీలకమైన కంటెంట్ పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా.. సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. మాస్ జతార చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు. కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు మాస్ జాతర విషయానికొస్తే.. 'ధమాకా' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత హీరో రవితేజ, హీరోయిన్ శ్రీలీల మళ్లీ జంటగా కలిసి నటిస్తున్న సినిమా ఇది. రవితేజ కెరీర్‌లోని ఈ 75వ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.



## శ్రీలీల హిందీ డెబ్యూ ఎవరితో

తెలుగులో టాప్ మోస్ట్ డిమాండ్ ఎంజాయ్ చేస్తున్న శ్రీలీల త్వరలో పరాశక్తితో తమిళంలో అడుగు పెట్టనుంది. కన్నడలో జూనియర్ ద్వారా ఆ లాంఛనం అయిపోవడంతో నెక్స్ట్ టార్గెట్ హిందీ కానుంది. తను అక్కడ రెండు సినిమాలు చేసింది. వాటిలో మొదటిది ఇబ్రహీం అలీ ఖాన్ సరసన చేసిన డైలర్. అయితే షూటింగ్ ఏ దశలో ఉందనేది ఇప్పటిదాకా ఎలాంటి అప్డేట్ లేదు. స్త్రీ లాంటి బ్లాక్ బస్టర్స్ నిర్మించిన మాడాక్ ఫిలిమ్స్ దీనికి నిర్మాత. ట్విస్ట్ ఏంటంటే డైలర్ ని నేరుగా ఓటిటి రిలీజ్ చేయాలనే ఆలోచనలో నిర్మాణ సంస్థ ఉందని ముంబై టాక్. అధికారిక ప్రకటన రాలేదు కానీ టాక్స్ బలంగా ఉన్నాయి. డైలర్ కన్నా ఎక్కువగా శ్రీలీల ఆశలు కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న సినిమా మీదున్నాయి. ఆషీకీ 3గా ప్రచారంలో ఉన్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో మంచి పాటలు, సైయారా స్థాయిలో రొమాన్స్, యూత్ ని ఆకట్టుకునే అంశాలు చాలా ఉన్నాయని వినికిడి. ఇది థియేటర్ రిలీజ్ అవుతుంది. దీంతో తనకు పెద్ద బ్రేక్ దక్కుతుందనే నమ్మకం శ్రీలీలలో ఉంది. కార్తీక్ ఆర్యన్ తో తన స్నేహం గురించి ముంబై మీడియాలో ఏవేవో ప్రచారాలు జరిగినా వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్తోంది.




## హనుమాన్ హీరో కొత్త మూవీ.. రిలీజ్ డేట్ ఇదే

బాలనటుడిగా కెరీర్ మొదలుపెట్టి.. హీరోగా 'హనుమాన్'తో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న తేజా సజ్జా.. ఇప్పుడు 'మిరాయ్'తో రాబోతున్నాడు. ఇది సూపర్ హీరో తరహా సినిమానే. చాన్నాళ్లుగా వాయిదాలు పడుతూ వచ్చింది. ఫైనల్‌గా సెప్టెంబరు తొలివారం రిలీజ్ పెట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడిందని చెబుతూ కొత్త రిలీజ్ డేట్ ప్రకటించారు. తేజా సజ్జా హీరోగా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్‌గా చేస్తున్నాడు. రితికా నాయక్ హీరోయిన్. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్స్ మీడియా సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఈ చిత్రాన్ని తొలుత సెప్టెంబరు 5న రిలీజ్ చేయాలనుకున్నారు. మరి ఏమైందో ఏమో గానీ వారం ఆలస్యంగా అంటే సెప్టెంబరు 12న థియేటర్లలో తీసుకురానున్నట్లు ఇప్పుడు కొత్త పోస్టర్ వదిలారు. అలానే ఈనెల 28న ట్రైలర్ రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ సినిమా విడుదలకు ముందే పీపుల్స్ మీడియా సంస్థలో తేజా సజ్జా మరో చిత్రానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. రీసెంట్‌గానే ఆ ప్రకటన కూడా వచ్చింది. అయితే అది 'జాంబీరెడ్డి' సీక్వెల్ అని సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది.

## కమర్షియల్ సినిమాల్లో వెయ్యి తప్పులున్నా పట్టించుకోరు

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కాండ్రేగులా దర్శకత్వం వహించగా ఆగష్టు 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. అయితే ఈ సినిమాపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విమర్శలపై తాజాగా స్పందించింది అనుపమ. 'పరదా' సినిమా విజయోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ.. కమర్షియల్ సినిమాల్లో ఎన్ని తప్పులు ఉన్నా విమర్శకులతో పాటు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోరని, కానీ ప్రయోగాత్మక, నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలను తెరకెక్కిస్తే అందులో వెయ్యి తప్పులు వెతుకుతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పరంగానే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఇలాంటి ధోరణులు కనిపిస్తుంటాయని తెలిపారు. కొత్తగా ఏదైనా ప్రయత్నిస్తే దానిని సగం మంది విమర్శిస్తుంటారని, అయితే తాము పడిన కష్టాన్ని గుర్తించి, ఇలాంటి కొత్త కథలను ప్రోత్సహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల కూడా మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు మంచి కథలను ఆదరిస్తారనే నమ్మకంతోనే ఈ సినిమా తీశామని, కానీ కొందరు మంచి కంటెంట్‌ను విస్మరించి తప్పులు వెతకడంపైనే దృష్టి సారిస్తున్నారని అన్నారు. ముఖం కనిపించని పాత్రలో నటించేందుకు ఒప్పుకున్న అనుపమ ధైర్యం గొప్పదని, ఈ సినిమాతో ఆమెకు జాతీయ అవార్డు రావాలని ఆకాంక్షించారు.




PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com